www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -126 సోమవారం 4 ఆగస్టు 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నేడు కేబినెట్ భేటీ

## కాళేశ్వరం అవకతవకలు.. కేబినెట్ నిర్ణయంపై ఉత్కంఠ..



- కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించే అవకాశం
- అవకతవకలపై విచారణకు ప్రత్యేక బృందం.. అసెంబ్లీలో చర్చ
- మూడు రోజుల పాటు సభ.. సభ్యులందరికీ కమిషన్ నివేదిక.. సిట్ వేయడమా.. చర్యలకు ఉపక్రమించడమా?
- నేటి మంత్రివర్గ భేటీలో సుదీర్ఘంగా చర్చించి నిర్ణయం.. అన్ని పార్టీల ఎమ్మెల్యేల అభిప్రాయాలు సేకరించే యోచన
- అసలేం జరిగిందో ప్రజలకు తెలిసేలా సభలో సమగ్ర చర్చ..
- సచివాలయంలో భేటీ అయిన అధికారుల కమిటీ

**హైదరాబాద్, ఆగస్టు 3 ప్రజావినికిడి,**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలపై ప్రభుత్వం ప్రత్యేక విచారణ బృందాన్ని నియమించనుందని సమాచారం. ఇదే అంశంపై ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశాలను కూడా నిర్వహించాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. తెలంగాణకు వరంగా గత సర్కారు అభివర్ణించిన కాళేశ్వరం.. ప్రజాధనం వృథా చేసిన ప్రాజెక్టుగా మారిందంటూ విచారణ కమిషన్ చెప్పిన వివరాలను ప్రజలకు వివరించేందుకు సర్కారు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. ఈ మొత్తం వ్యవహారంపై.. సోమవారం నిర్వహించే మంత్రివర్గ సమావేశంలో చర్చించి, కీలక నిర్ణయం తీసుకోనుంది. విశ్వసనీయ సమాచారం మేరకు.. కాళేశ్వరం అవకతవకలపై ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపైనే క్యాబినెట్ భేటీలో ప్రధానంగా చర్చించనున్నారు.

మిగతాది 2లో...



## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మెగాస్టార్

- హైదరాబాద్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశం
- మర్యాదపూర్వక భేటీ అని సీఎం కార్యాలయం వెల్లడి
- భేటీ వీడియోను 'ఎక్స్'లో పోస్ట్ చేసిన సీఎంఓ
- తెలుగు సినీ కార్మికుల్ సమ్మె పిలుపు నేపథ్యంలో ప్రాధాన్యత
- పరిశ్రమ సమస్యలపై చర్చించారనే ఊహాగానాలు

**హైదరాబాద్ ఆగస్టు 3 ప్రజావినికిడి,**

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఈ భేటీ జరిగింది. చిరంజీవి మర్యాదపూర్వకంగా సీఎంతో సమావేశమై మాట్లాడారంటూ సీఎంఓ కార్యాలయం ఈ భేటీకి సంబంధించిన వీడియోను 'ఎక్స్' ప్లాట్‌ఫారమ్‌లో పోస్టు చేసింది. కాగా, చిత్ర పరిశ్రమలోని సమస్యలపై చర్చించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని చిరంజీవి కలిశారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా, తెలుగు సినీ కార్మికుల ఫెడరేషన్ సమ్మెకు పిలుపునిచ్చిన సమయంలో ఈ భేటీ జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# క్వారీలో ఘోరం..

## బండరాళ్లు పడి ఆరుగురు మృతి





- బాపట్ల జిల్లా బల్లికురవ క్వారీలో ఘోర ప్రమాదం
- పనిచేస్తుండగా కూలిన రాళ్లు.. కార్మికులు దుర్మరణం
- ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని అధికారులకు సూచన

**బాపట్ల ఆగస్టు 3 ప్రజావినికిడి,**

బాపట్ల జిల్లా బల్లికురవలో ఆదివారం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. గ్రానైట్ క్వారీలో బండరాళ్లు మీద పడడంతో ఆరుగురు కార్మికులు దుర్మరణం పాలయ్యారు. పదహారు మంది కార్మికులు క్వారీలో పని చేస్తుండగా అకస్మాత్తుగా బండరాళ్లు కిందపడ్డాయని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. మిగతాది 2లో...



## ఫోన్ నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు!

- నమోదు, సవరణ, డౌన్‌లోడ్‌కు అవకాశం.. నకిలీలకు చెక్.. పారదర్శకంగా సేవలు
- కొత్త విధానంపై జీహెచ్ఎంసీ కసరత్తు
- కేంద్ర ప్రభుత్వ సీఆర్ఎస-ఓఆర్‌జీఐ అనుసంధానానికి ప్రతిపాదనలు సర్కారు ఆమోదిస్తే అందుబాటులోకి..

## బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు లు పంపిణి లో విఫలం



2లో.

- కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై క్యాబినెట్ లో జ్యూడీషియల్ రిపోర్ట్
- మంత్రులు అడ్లూరి,ఉత్తమ్,తుమ్మల, పొన్నం

## లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

### రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు: అంబటి రాంబాబు

- అసలు ఉనికిలోనే లేని లిక్కర్ కేసును సృష్టించారని అంబటి ఆరోపణ
- వైసీపీ నేతలను వేధించడానికే ప్రభుత్వం కుట్ర చేస్తోందని విమర్శ
- చెవిరెడ్డి అనుచరుడిదంటూ ప్రచారంలో ఉన్న వీడియోపై కీలక వ్యాఖ్యలు
- రూ.2000 నోట్ల వీడియోతో కేసును పక్కదారి పట్టిస్తున్నారని ఫైర్
- ఏసీబీ కోర్టు ఆదేశాలతో చంద్రబాబు సిట్ కుట్ర బయటపడిందన్నారు
- సీజ్ చేసిన నగదును పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వెల్లడి



2లో.

## ఆ డబ్బు లెక్కలు చూసింది జగన్ అనుచరుడే!

### మంత్రి సత్యకుమార్

- జైలుకు వెళ్లాల్సి వస్తుందనే భయంతోనే జగన్ సానుభూతి డ్రామా
- మద్యం కుంభకోణం డబ్బు బయటపడుతోందని సత్యకుమార్ వ్యాఖ్యలు
- డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా? అని ప్రశ్న



2లో.

## శ్రీశైలం గేట్లు మూసివేత

### ఎగువ నుంచి తగ్గిన వరద ప్రవాహం

నంద్యాల, **ఆగస్టు 3 ప్రజావినికిడి,**

ఎగువ నుంచి శ్రీశైలం డ్యాంకు వరద ప్రవాహం తగ్గింది. దీంతో జలాశయంలోని అన్ని గేట్లను ఆదివారం మూసేశారు. జూరాల, సుంకేసుల నుంచి 1,26,420 క్యూసెక్కుల వరద శ్రీశైలంలోకి వస్తోంది. కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుదుత్పత్తి ద్వారా 66,297 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగులకు చేరింది. 199.27 టీఎంసీల నీరుంది.



## బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన విభేదాలు



### కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు
- జగదీశ్ రెడ్డి ఓ 'లిల్లిపుట్' అని, కేసీఆర్ లేకపోతే ఆయనెవరని వ్యాఖ్య
- తనపై కొందరు పార్టీ నేతలే కుట్ర చేస్తున్నారని కవిత ఆరోపణ
- కవిత వ్యాఖ్యలకు జగదీశ్ రెడ్డి ఘాటుగా బదులు, సెటైర్లు
- కేసీఆర్ శత్రువుల మాటలను కవిత వాడుతున్నారని జగదీశ్ రెడ్డి ఆరోపణ



2లో.

# బీఆర్ఎస్‌లో తారాస్థాయికి చేరిన నేతల మధ్య విభేదాలు

## కవిత, జగదీశ్ రెడ్డి మధ్య మాటల తూటాలు!

**హైదరాబాద్ ఆగస్టు 3 ప్రజావినికిడి,**

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై పరోక్షంగా విరుచుకుపడ్డారు. జగదీశ్ రెడ్డిని 'లిల్లిపుట్' అంటూ సంబోధించిన కవిత, కేసీఆర్ నీడలో బతికే ఆయనకు సొంత అస్తిత్వం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. దీనిపై జగదీశ్ రెడ్డి కూడా అంతే స్థాయిలో స్పందిస్తూ సెటైరికల్ కౌంటర్ ఇచ్చారు.ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడిన కవిత, తనపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేస్తున్న అనుచిత వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని కొందరు ముఖ్య నేతల హస్తం ఉందని సంచలన ఆరోపణలు చేశారు. "పార్టీలోని ఒక అగ్రనేత ప్రోద్బలంతోనే నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేయిస్తున్నారు. అందుకే బీఆర్ఎస్ నేతలు ఎవరూ దీనిపై మాట్లాడటం లేదు" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జగదీశ్ రెడ్డిని ఉద్దేశిస్తూ, "కేసీఆర్ అనే నీడ లేకపోతే మీరెవరు? నల్గొండ జిల్లాలో పార్టీని నాశనం చేశారు. తర్వాత పార్టీలో చేరిన ఓ చిన్న నేత కూడా నా విశ్వసనీయతను ప్రశ్నించే స్థాయికి వచ్చారు" అని మండిపడ్డారు.తనను ఒంటరిని చేసి, పక్కన పెట్టాలని చూస్తున్నారని, అయితే కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానని, చేసిన వారికి తగిన ఫలితం దక్కుతుందని కవిత అన్నారు. కొద్ది నెలల క్రితం కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయిన నాటి నుంచి కవిత అసంతృప్తితో ఉన్న విషయం తెలిసిందే. "కేసీఆర్ ఒక దేవుడు, కానీ ఆయన చుట్టూ రాక్షసులు చేరారు" అని ఆమె గతంలో చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు.

**కవిత వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి స్పందన**

కవిత చేసిన తీవ్ర వ్యాఖ్యలపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కూడా ఎక్స్ వేదికగా ఘాటుగా స్పందించారు. "నా ఉద్యమ ప్రస్థానానికి సంబంధించి కవితమ్మకు ఉన్న జ్ఞానానికి నా జోహార్లు. కేసీఆర్ శత్రువులైన రేవంత్, రాధాకృష్ణ లాంటి వారు నా గురించి మాట్లాడిన మాటల్ని ఆమె మరొక్కసారి వల్లె వేసేందుకు చేసిన ప్రయత్నానికి నా సానుభూతిని తెలియజేస్తున్నా" అంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# క్వారీలో ఘోరం..

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాద వివరాలు తెలిసిన వెంటనే సీఎం చంద్రబాబు స్పందించారు. కార్మికులు మృతి చెందడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులతో మాట్లాడిన ఆయన, ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. గాయపడిన వారికి తక్షణమే అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అదే సమయంలో, ఈ ప్రమాదం జరగడానికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపి, నివేదిక సమర్పించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఆ డబ్బు లెక్కలు చూసింది జగన్ అనుచరుడే!

## మంత్రి సత్యకుమార్

ఏపీ లిక్కర్ స్కాంతో సంబంధం ఉందని భావిస్తున్న డబ్బు లెక్కిస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై ఏపీ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ స్పందించారు. తిరుపతిలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ హయాంలో జరిగిన వేల కోట్ల మద్యం కుంభకోణానికి సంబంధించిన డబ్బు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడుతోందని, ఆ కుంభకోణం ఆర్థిక లావాదేవీలన్నీ పర్యవేక్షించింది మాజీ ముఖ్యమంత్రి జగన్ అనుచరుడేనని ఆరోపణలు చేశారు. "ఆ డబ్బు లెక్కలు చూసిన వ్యక్తి జగన్‌కు అత్యంత సన్నిహితుడు కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, "గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం మద్యం ద్వారా ప్రజల రక్తాన్ని పీల్చి, వేల కోట్లు కొల్లగొట్టింది. ఆ అవినీతి సొమ్ము ఇప్పుడు వెలుగులోకి వస్తోంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఒక్కరే. చట్టం తనపని తాను చేసుకుపోతుంది. త్వరలోనే అసలు దోషులెవరో ప్రజల ముందు నిలబెడతాం. కానీ, ఏ పాపం ఎరగనట్టు, తమకు ఏమీ సంబంధం లేనట్టు వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారు" అని ఎద్దేవా చేశారు.జగన్ కు జైలు భయం పట్టుకుందని, అందుకే ప్రజల సానుభూతి పొందేందుకు కొత్త డ్రామాలకు తెరలేపారని మంత్రి ధ్వజమెత్తారు. "తనపై తానే దాడులు చేయించుకోవడం, ఇప్పుడు పోలీసు వ్యవస్థను కించపరిచేలా మాట్లాడటం వంటి చర్యలన్నీ ఆ భయంలోంచి పుట్టినవే. రాబోయే రోజుల్లో తన అవినీతి బాగోతాలు బయటపడి మళ్లీ జైలుకు వెళ్లాల్సి వస్తుందనే ఆందోళన ఆయన మాటల్లో స్పష్టంగా కనిపిస్తోంది" అని అన్నారు.

## లిక్కర్ స్కామ్ విచారణలో స్పీడ్ పెరిగింది: అనిత



శ్రీకాకుళం, **ఆగస్టు 3 ప్రజావినికిడి,**

రాష్ట్రంలో లిక్కర్ స్కామ్‌పై విచారణలో స్పీడ్ పెరిగిందని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఆదివారం ఆమె శ్రీకాకుళం జిల్లాలో అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామి, శ్రీకూర్మనాథస్వామి ఆలయాలను దర్శించుకున్నారు. అరసవల్లిలో మంత్రి మాట్లాడుతూ "ఏడాది కాలంలో పోలీసు వ్యవస్థలో ఎన్నోమార్పులు తెచ్చాం. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయితే.. పోలీసు వ్యవస్థతోపాటు ఇతర వ్యవస్థల్లోనూ సంస్కరణలు తెచ్చాం. రాష్ట్రాన్ని గంజాయి రహిత ఏపీగా మార్పు చేసేందుకు 'ఈగల్ టీమ్'ను తీసుకువచ్చాం. మహిళల భద్రత కోసం శక్తి యాప్‌ను ప్రవేశపెట్టాం. పోక్సో కేసుల విషయాల్లో కన్విక్షన్ రేటు పెరిగింది. ఆరు నెలల్లోనే విచారణ పూర్తయి.. శిక్షలు పడుతున్నాయి. లిక్కర్ స్కామ్‌లో చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని అన్నారు

# ఐటీ లో కొలువుల్లేవ్

## 7 త్రైమాసికాలుగా ఇదే పరిస్థితి

## రిక్రూట్‌మెంట్ సంస్థ క్వెస్ కార్ప్ వెల్లడి




న్యూఢిల్లీ: దేశీయ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ (ఐటీ) సంస్థల్లో నియామకాలు పూర్తిగా నిలిచిపోయాయి. గడచిన 6-7 త్రైమాసికాలుగా పలు ఐటీ కంపెనీలు నియామకాలను దాదాపు పక్కనబెట్టినట్లు రిక్రూట్‌మెంట్ సేవలందించే క్వెస్ కార్ప్ సంస్థ వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరుతో ముగిసే ద్వితీయ త్రైమాసికంలోనూ ఇదే పరిస్థితి కొనసాగనుందని తెలిపింది. ప్రస్తుతం ఐటీ నిపుణుల డిమాండ్‌లో దాదాపు 73 శాతం గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు (జీసీసీ), నాన్ ఐటీ కంపెనీల నుంచే వస్తోంది తప్ప.. ఐటీ కంపెనీల నుంచి పెద్దగా లేదని క్వెస్ కార్ప్ సీఈఓ,ఈడీ గురుప్రసాద్ శ్రీనివాసన్ చెప్పారు. సేవలపై ఎక్కువగా ఆధారపడిన ఐటీ కంపెనీలైతే గత ఆరేడు త్రైమాసికాలుగా నియామకాలను పూర్తిగా నిలిపివేసాయని ఆయన తెలిపారు. కొన్ని ఐటీ సేవల కంపెనీలైతే ఉన్న ఉద్యోగులకే ఇక సెలవు అని చెబుతున్నాయి. జీసీసీలు, నాన్ ఐటీ కంపెనీలు కూడా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో నైపుణ్యాలు ఉన్న ఉద్యోగులనే ఎక్కువగా నియమించుకుంటున్నాయని శ్రీనివాసన్ తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డు లు పంపిణి లో విఫలం

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై క్యాబినెట్ లో జ్యుడీషియల్ రిపోర్ట్

## మంత్రులు:- అడ్లూరి,ఉత్తమ్,తుమ్మల, పొన్నం - మండలంలో ఐటిఐ కళాశాలకు శంకుస్థాపన






**పెద్దపల్లి ఆగస్టు 3 ప్రజావినికిడి,**

పెద్దపల్లిజిల్లా ధర్మారం మండలంలో 45 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు,పొన్నం ప్రభాకర్ లతో కలిసి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన చేశారు.అనంతరం లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో భాగంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అయన తెలిపారు గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం కాగితాలను పట్టుకొని ఆఫీసుల చుట్టూ తిరిగారని గుర్తుకు చేశారు.ధర్మపురి నియోజకవర్గంలో 90 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి వున్నారని గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రిగా వున్న హరీష్ రావు పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేస్తామని,లక్ష్మీనరసింహ



ప్రాజెక్టు పేరు అసెంబ్లీ సాక్షిగా ప్రకటించి,ప్రజలను మోసం చేశాడని ఆయన పేర్కొన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు అదనపు టీఎంసి పేరుతో పేదల భూములని లాక్కొన్నారని మండిపడ్డారు.పత్తిపాక ప్రాజెక్టు డీపీఆర్ కోసం ఒక కోటి 50 లక్షల నిధులను మంజూరు చేయడం నియోజకవర్గంలో సాగునీటి కోసం నిధులను మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ గోదావరిపై ఆంధ్ర ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్ట్ ను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వ్యతిరేకిస్తుందని రెండు చట్టాలకు ఆ ప్రాజెక్టు వ్యతిరేకమని మంత్రి ఉత్తమ్ కుమార్ ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై రేపు క్యాబినెట్ లో జ్యుడీషియల్ రిపోర్ట్ ను ప్రవేశపెడతామని తెలిపారు. పత్తిపాక రిజర్వాయర్ డిపిఆర్ కోసం కోటి పది లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు ఈసందర్భంగా హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ లో సుధీర్ఘ కాలం గా పార్టీ జెండా మోసిన లక్ష్మణ్ కుమార్ ను అధిష్ఠానం గుర్తించిందని రాహుల్ గాంధీ చొరవతోనే లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి వచ్చిందని ఆయన అన్నారుధర్మపురి నియోజకవర్గం వెంట గోదావరినది ప్రవహిస్తున్న నది జలాలపై హక్కుల విషయంలో గత ప్రభుత్వంలో ధర్మపురి నియోజకవర్గప్రజలకు అన్యాయం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# నేడు కేబినెట్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అలాగే.. ఈ ప్రాజెక్టు అవకతవకల వెనుక ఉన్న రాజకీయ నాయకులపై ఎలాంటి చర్యలు తీసుకోవాలి? అధికారులపై ఏ విధమైన చర్యలకు ఉపక్రమించాలనే విషయాలపైనా చర్చించనున్నారు. దాంతోపాటు.. శాసనసభ సమావేశాలు నిర్వహించి, సభ్యులందరికీ విచారణ కమిషన్ నివేదికను అందించి.. దానిపై చర్చ జరపాలనే యోచనలోనూ సర్కారు ఉన్నట్టు సమాచారం. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో అసలేం జరిగిందనేది ప్రజలకు స్పష్టంగా తెలిసే అవకాశం ఉంటుందని భావిస్తోంది. కాగా కాళేశ్వరంపై విచారణ కోసం ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్ అందించిన నివేదికపై అధ్యయనానికి.. సాధారణ పరిపాలన, న్యాయ, సాగునీటి పారుదల శాఖల ముఖ్యకార్యదర్శులతో ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది.

ఆ కమిటీ ఆదివారం సాయంత్రం సచివాలయంలో భేటీ అయి చర్చించింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, నిధుల ఖర్చు వ్యవహారంపై.. పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికలో పలు సిఫారసులు కూడా చేసింది. ఆ సిఫారసుల మేరకు నేరుగా చర్యలకు ఉపక్రమించాలా? లేక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలా? అనే అంశంపై క్యాబినెట్ భేటీలో చర్చించి ఒక నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అప్పటి సీఎం కేసీఆర్, మంత్రులు హరీశరావు, ఈటల పాత్రల గురించి వివరించిన కమిషన్.. అధికారుల ప్రమేయం, వారు నిర్వర్తించిన పాత్రల గురించి కూడా వివరించింది. ఈ నేపథ్యంలో కమిషన్ ప్రస్తావించిన అ?ధికారులపై ఎలాంటి చర్యలకు ఉపక్రమించాలనేదానిపైనా కీలకంగా చర్చించనున్నట్టు తెలిసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో పనిచేసిన అప్పటి ఈఎన్‌సీ మురళీధర్, హరిరామ్.. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఇప్పటికే అరెస్టయ్యారు. అలాగే అప్పటి




నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ, సీఎంవో అదనపు కార్యదర్శిగా వ్యవహరించిన స్మితా సభర్వాల్‌తో పాటు మరికొంత మంది అధికారులపై తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి కూడా ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం.

కాళేశ్వరం ఒక్క అంశంపైనే రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ప్రత్యేకంగా సమావేశం కానుంది. తెలంగాణ ఏర్పాటయ్యాక ఇలా ఒకే అంశం ఎజెండాగా క్యాబినెట్ భేటీ కావడం ఇదే మొదటిసారి. ఈ వ్యవహారాన్ని సర్కారు ఎంత తీవ్రంగా పరిగణిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఉమ్మడి ఏపీలోనూ ఒకే ఎజెండాపై క్యాబినెట్ భేటీ జరిగిన దాఖలాలు పెద్దగా లేవు. అలాగే ఇదే అంశంపై శాసనసభ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ఈ భేటీలో నిర్ణయిస్తే.. అలా ఒకే అంశంపై అసెంబ్లీ నిర్వహించడం కూడా తొలిసారి అవుతుందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశం కానుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని బరాజ్‌ల నిర్మాణంలో అవకతవకతలపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదికపై ఈ సమావేశంలో చర్చిస్తారు. తదుపరి కార్యాచరణను సిద్ధం చేస్తారు. మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో సమావేశమై క్యాబినెట్ నోట్ తయారీపై చర్చించారు. నివేదికపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ సూచనలపై క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తారు. బాధ్యులపై ఏసీబీతో అవినీతి నిరోధక చట్టం కింద విచారణ జరిపించాలా లేక సిట్ ఏర్పాటు చేయాలా అనే అంశాలను మంత్రివర్గం పరిశీలించే అవకాశం ఉంది

# లిక్కర్ కేసు ఓ కట్టుకథ..

## రూ.2000 నోట్ల వీడియోతో కుట్ర బట్టబయలు: అంబటి రాంబాబు

**ఆగస్టు 3 ప్రజావినికిడి,**

లిక్కర్ కుంభకోణం కేసు పూర్తిగా కల్పితమని, కేవలం వైసీపీ ఇమేజ్ ను దెబ్బతీసి, ఆ పార్టీ నాయకులను వేధించేందుకే ఈ కేసును బనాయించారని మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అనుచరుడికి సంబంధించిందంటూ ప్రచారంలో ఉన్న వీడియో, అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నంలో భాగమేనని విమర్శించారు.

ఆ వీడియోలో కనిపిస్తున్న రూ.2000 నోట్ల కట్టలే ప్రభుత్వ కుట్రకు నిదర్శనమని అంబటి పేర్కొన్నారు. "ఎన్నికలు జరిగింది 2024 మే నెలలో. రూ.2000 నోట్లను రిజర్వ్ బ్యాంక్ మే 2023 నాటికే చెలామణి నుంచి ఉపసంహరించుకుంది. ఇప్పుడు బయటపెట్టిన వీడియోలో స్పష్టంగా రూ.2000 నోట్ల కట్టలు కనిపిస్తున్నాయి. దీన్నిబట్టి ఎన్నికల్లో లిక్కర్ వ్యాపారంతో వచ్చిన డబ్బును చెవిరెడ్డి పంపిణీ చేశారన్న ఆరోపణ అబద్ధమని వారే ఒప్పుకున్నట్టు కాదా?" అని అంబటి ప్రశ్నించారు. ఈ వీడియోను లిక్కర్ కేసుకు ముడిపెట్టడం ద్వారా, చంద్రబాబు



వేసిన సిట్ కుట్ర చేస్తోందని ఆయన ఆరోపించారు. ఈ కేసులో సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, అందుకే కేవలం గాలి మాటలు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. కేసులో భాగంగా సీజ్ చేసిన రూ.11 కోట్ల నగదు విషయంలో ఏసీబీ కోర్టు ఇచ్చిన ఆదేశాలతో ప్రభుత్వ కుట్ర బయటపడిందని తెలిపారు. ఆ నోట్ల సీరియల్ నంబర్లను నమోదు చేసి, ఫోటోలు తీయమని కోర్టు ఆదేశించినప్పటికీ, సిట్ అధికారులు ఆ ఆదేశాలను పక్కనపెట్టి, ఆధారాలను నాశనం చేసేందుకు ఆ నగదును హడావుడిగా బ్యాంకులో జమ చేశారని ఆరోపించారు. దీనిపై నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించగా, స్వాధీనం చేసుకున్న నోట్లను విడిగా ఉంచాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం ఆ నోట్లను పరిశీలిస్తే, అవి ఎప్పుడు, ఎక్కడి నుంచి విడుదలయ్యాయో తేలిపోతుందని అంబటి వివరించారు.ఒక తప్పును కప్పిపుచ్చుకోవడానికి చంద్రబాబు ప్రభుత్వం మరొక తప్పు చేస్తోందని, అక్రమ అరెస్టులు, తప్పుడు ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజలు ఈ పరిణామాలన్నింటినీ నిశితంగా గమనిస్తున్నారని అన్నారు.

కాగా, 2019-24 మధ్య వైసీపీ హయాంలో లిక్కర్ కుంభకోణం జరిగిందని, సుమారు రూ.3,500 కోట్ల మేర అక్రమాలు జరిగాయని సిట్ ఆరోపిస్తోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
సోమవారం 4 ఆగస్టు 2025

# ఫోన్ నుంచే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు!

**నమోదు, సవరణ, డౌన్‌లోడ్‌కు అవకాశం.. నకిలీలకు చెక్..**

**పారదర్శకంగా సేవలు**

**కొత్త విధానంపై జీహెచ్ఎంసీ కసరత్తు**

**కేంద్ర ప్రభుత్వ సీఆర్ఎస-ఓఆర్‌జీఐ అనుసంధానానికి ప్రతిపాదనలు**

**సర్కారు ఆమోదిస్తే అందుబాటులోకి..**



హైదరాబాద్ **ఆగస్టు 3 ప్రజావినికిడి,**అవకతవకలకు ఆస్కారం లేని, పారదర్శకంగా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే నూతన విధానం అమలుకు జీహెచ్ఎంసీ కసరత్తు వేగవంతం చేసింది. మీ సేవా కేంద్రాలకు వెళ్లకుండా మొబైల్, వెబ్ ద్వారా పౌరులు నేరుగా సర్టిఫికెట్ల కోసం నమోదు, సవరణకు దరఖాస్తు, డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కల్పించేలా అధునాతన సాంకేతికతను అందుబాటులోకి తీసుకువస్తోంది. నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి చెక్ పెట్టడంతో పాటు సంబంధిత అధికారి పరిశీలన అనంతరమే జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకోసం భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం (ఓఆర్‌జీఐ) పరిధిలోని సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ (సీఆర్ఎస)లోకి మారాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనకు ఇప్పటికే పురపాలక శాఖ ఆమోదం తెలుపగా సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. ఈ ఫైల్ డైరెక్టర్ హెల్త్ (డీహెచ్) నుంచి వైద్యారోగ్య శాఖ ముఖ్య కార్యదర్శికి వెళ్లిందని, అక్కడి నుంచి సర్కారుకు పంపాల్సి ఉంటుందని ఓ అధికారి తెలిపారు. ఏటా జీహెచ్ఎంసీ పరిధిలో 2 లక్షల వరకు జననాలు, 60 వేల నుంచి 70 వేల వరకు మరణాలు నమోదవుతున్నాయి.

మెరుగైన పౌరసేవల కోసమంటూ గతంలో తక్షణ ఆమోదం అవకాశాన్ని కల్పించారు. దీన్ని కొన్ని మీ సేవా కేంద్రాల నిర్వాహకులు, జీహెచ్ఎంసీ ఉద్యోగులు దుర్వినియోగం చేశారు. సుమారు 26 వేల నకిలీ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేశారు. ఈ తరహా అక్రమాలకు చెక్ పెట్టేలా కేంద్ర ప్రభుత్వ పోర్టల్‌తో అనుసంధానం కావాలని రెండున్నరేళ్లుగా జీహెచ్ఎంసీ కసరత్తు చేస్తోంది. గత ప్రభుత్వం అంగీకరించకపోవడంతో కాంగ్రెస్ సర్కారు వచ్చాక ప్రతిపాదన తిరిగి తెరపైకి వచ్చింది. జనన, మరణాల నమోదుకు ఓఆర్‌జీఐ దేశమంతటా ఏకీకృత సాఫ్ట్‌వేర్ వినియోగిస్తోంది. ఇప్పటికే దీనిని ఆంధ్రప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సాంకేతిక సేవలు అందిస్తోంది. ఆ సంస్థకు జీహెచ్ఎంసీ ఏటా రూ.5 కోట్ల వరకు చెల్లిస్తోంది. సీఎసఆర్-ఓఆర్‌జీఐ సాంకేతిక సేవలను ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

# సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ లావాదేవీల సేవలను అందించాలి..

**అగ్ర సెట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించినరాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు..**






**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):ఆగష్టు 3,**సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ లావాదేవీల సేవలను అందించాలని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్రరావు అన్నారు. రాజేంద్రనగర్ గగన్ పహాడ్ పరిధిలోని అగ్ర సెట్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ తొమ్మిదవ శాఖను తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు చేతుల మీదుగా ఆదివారం ఘనంగా ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉంటూ లావాదేవీల సేవలను అందించాలని ఆయన సిబ్బందికి సూచించారు.అతి తక్కువ వడ్డీతో రుణాలు అందించేందుకు అగ్రిసెన్ బ్యాంక్ ఉందన్నారు.ఈ బ్యాంక్ గగన్ పహాడ్ ప్రాంతంలో ఏర్పాటు చేసినందుకు అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. సీనియర్ వైస్ చైర్మన్ నవీన్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ ఈ నూతన శాఖ ప్రారంభం ద్వారా ప్రజలకు మరింత సమీపంగా,నైతికతో కూడిన సేవలందించడమే తమ లక్ష్యం అని ఆయన అన్నారు.ఇదే బ్యాంకు ఇంకా రెండు శాఖలలో ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్,రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,రవీంద్ర కుమార్ అగర్వాల్, చైర్మన్ ఎండి దివ్య శక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్, వినయ్ ఆర్ సుబూ ఎండి ఆర్కే ఎస్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్,మోతిలాల్ జైన్ బాల్కట్,చైర్మన్ ఎండి నమీశ్రీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్,ప్రమోద్ కుమార్ కేడియా చైర్మన్,సురేష్ కుమార్ అగర్వాల్, నారాయణఖేడ్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ని ఆత్మీయముగా పలకరించిన వెంకయ్య నాయుడు మాజీ ఉప రాష్ట్రపతి

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆపరేషన్ సింధూ విజయవంతములో కీలక పాత్ర పోషించిన శాస్త్రవేత్తలు సైనిక దళాలను గౌరవిస్తూ,ఏ బి ఆర్ ఎస్ ఎం ఆధ్వర్యంలో హైదరాబాద్ అకడమిషియన్లు నిర్వహించిన శాల్యూట్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకయ్య నాయుడు మాజీ ఉపరాష్ట్రపతి.ఈ సందర్భములో కలసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిని వెంకయ్య నాయుడు ఆత్మీయముగా పలకరించారు.ఈ కార్యక్రమములో రక్షణ శాఖ సలహాదారు డా.సతీష్ రెడ్డి,ఏ బి ఆర్ ఎస్ ఎం జాతీయ సంయుక్త కార్యదర్శి గుంత లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆపరేషన్ సింధూ విజయవంతములో కీలక పాత్ర వహించిన ప్రముఖ శాస్త్రవేత్తలు, మేజర్ ఆరిమీ,మేధావులు మరియు



లెక్చరర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భముగా వెంకయ్య నాయుడు తో ఏబీవీపి లో ప్రకాశం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా పని చేస్తున్నప్పటి నుండి వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ శ్రీవర్ధన్ రెడ్డి రెండు సార్లు టీచర్ ఎమ్మెల్సీగా పోటీ చేసిన సందర్భములో అనేక ఎలక్షన్




ప్రచారములో పాల్గొన్న విషయాన్నీ గుర్తు చేశారు.నిజముగా వెంకయ్య నాయుడు సామాన్య రైతు కుటుంబములో పుట్టి అత్యున్నత స్థాయికి చేరుకున్నారు.వారి క్రమశిక్షణ జీవితం,అంకుఠితమైన దీక్ష,సిద్దంతా నిబద్దత ఎంతో గొప్ప స్థాయి కి చేర్చింది అని అన్నారు.

# కాంగ్రెస్ 420 ప్రభుత్వం..

## ప్రియాంక కక్కర్..

**ప్రజావినికిడి,(హిమాయత్ నగర్) :**
కాంగ్రెస్ ప్రభుత్వం 420 ప్రభుత్వమని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ అన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యాలయం లో ఆదివారం జరిగిన విలేఖరుల సమావేశం లో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్,రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్రా రాములు గౌడ్, విజయ్ మల్లంగిలతో కలిసి ప్రసంగించారు. అరవింద్ కేజ్రీవాల్ జీ మాత్రమే హామీలు ఇస్తాడు,ఇతరులు ఆయనను కాపీ చేస్తారు,కానీ ఓటర్లకు వారు ఇచ్చే వాగ్దానాలను అమలు చేయలేరు,అరవింద్ కేజ్రీవాల్ మాదిరిగా కాకుండా,రేవంత్ రెడ్డి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ బాధ్యతను రాష్ట్రంలోని పురుషులు,




విద్యార్థులపై వేస్తున్నారు.వారు ఇప్పుడు బస్ పాస్‌ల కోసం 40 రెట్లు ఎక్కువ చెల్లిస్తున్నారు. తెలంగాణ తన పౌరుల నుండి అత్యధిక పన్నులు వసూలు చేస్తుంది.ఈ డబ్బు ఎక్కడికి పోయింది.? ఈ డబ్బును తెలంగాణ పౌరులకు ఖర్చు చేయాలని అడిగారు ప్రియాంక కక్కర్ రేవంత్ రెడ్డికి ప్రతి నెలా 6000 యూనిట్ల ఉచిత విద్యుత్ లభిస్తుంది, కానీ తాను హామీ ఇచ్చినట్లుగా అన్ని ఇళ్లకు 200 యూనిట్లు ఇవ్వడానికి బదులుగా,అతను ఇన్వర్టర్ కంపెనీలకు విద్యుత్ కోతలు%డ% వ్యాపారాన్ని ఇస్తున్నాడు.

రాహుల్ గాంధీ చేతిలో రాజ్యాంగ పుస్తకంతో తిరుగుతాడు, ఫిరాయింపు విషయంలో ఆటోమేటిక్ అనర్హత కోసం వాదిస్తాడు, కానీ రేవంత్ రెడ్డి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తాడు. ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చట్టానికి భయపడకుండా కాంగ్రెస్ చేరమని బహిరంగంగా అడుగుతారని ప్రియాంక కక్కర్ విమర్శించారు

కల్యాణ లక్ష్మి పథకంలో 10 గ్రాముల బంగారం ఇస్తానని రేవంత్ రెడ్డి కూడా అబద్ధం చెప్పాడు. దీనిని అమలు చేయకపోవడమే కాకుండా ఆయన కళ్యాణ్ లక్ష్మి పథకాన్ని కూడా ఆపాడు.ఢిల్లీలో బిజెపి చేసినట్లుగా రేవంత్ రెడ్డి అనేక తప్పుడు వాగ్దానాలు చేశాడు.బిజెపి ఇప్పటికే ఢిల్లీలో పాలనకు చెడ్డ ఉదాహరణను చూపింది.

రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ నేపథ్యం నుండి వచ్చారు. బిజెపి సిద్ధాంతాలను అనుసరిస్తారనీ ప్రియాంక కక్కర్ విమర్శించారు.

# యువతరం రావాలి మార్పు కావాలని బీజేపీ పార్టీలో చేరిక,జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



**ప్రజావినికిడి,(నర్సంపేట):** నియోజకవర్గంలోనిచెన్నారావుపేట మండలం పుల్లయ్య బోడు గ్రామ పంచాయితీ లింగ్యా తండాకి చెందిన యువ నాయకుడు భూక్యా నరేష్ తో పాటు 10మంది పెద్దలు అలాగే యువకులు జిల్లా కౌన్సిల్ మెంబర్ డీ.రంజిత్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ...బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గత ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు,రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిధులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దామరప్పుల శేఖర్,ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శులు కీసరి సాంబరాజు,మురహరి విజయ్,బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు,పాల్తీయ శశీందర్,మారటి ఉప్పలయ్య,బానోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కీ.శే. నర్ర లావణ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమము చేసిన భర్త నర్రా గిరి





**ప్రజావినికిడి,(శంషాబాద్):**నర్ర గిరి సతీమణి ప్రథమ వర్ధంతి సందర్భంగా నేడు మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలోని 150 మందికి విశేష అన్నదాన కార్యక్రమము ఏర్పాటు చేసి అభాగ్యుల ఆకలిని తీర్చిన భర్త: నర్ర గిరి,కుమారులు: కళ్యాణ్,సిద్దు,విక్రమ్,కూతురు: భవాని,అక్క:ఈశ్వరమ్మ, అత్తమ్మ: నీలమ్మ వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు.
కీఎశేఎం నర్ర లావణ్య పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ఆశ్రమం తరుపున ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాము.అన్నదాత సుఖీభవ.దయచేసి ఆశ్రమాన్ని సందర్శించండి.. సహాయం అందించండి. అన్నం పరబ్రహ్మ స్వరూపం.అన్ని దానాలకన్నఅన్నదానం ముఖ్యమని ప్రస్తుతము మాతృదేవోభవ మానసిక వికలాంగుల అనాధ ఆశ్రమంలో మతిస్థిమితం కోల్పోయిన 150 మంది అభాగ్యులున్నారు.మీ పుట్టినరోజులు,పెళ్లి రోజులు,మరేదైనా మీ ఇంట్లో శుభాకార్యములుంటే మన మాతృదేవోభవ అనాధ ఆశ్రమంలో జరుపుకోవాలంటు.వీరికి మీరు ఒక్కపూట అన్నదానం చేసి వీరి ఆకలిని తీర్చగలరని. ఆశ్రమంలోని 150 మంది అభాగ్యులు అనాధలు, వికలాంగులకు రేషన్ గానీ,నిత్యవసర సరుకులు గానీ, కూరగాయలు గానీ, మీకు తోచినంతలో ఆశ్రమానికి సహాయ పడగలరని ఈ సందర్భంగా నర్ర గిరి తెలిపారు.

# నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ని కలసిన కొత్తూరు మండల బీజేపీ నాయకులు



**ప్రజావినికిడి,(కొత్తూరు):**కొత్తూరు మండల బీజేపీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి అదేవిధంగా వారి నూతనముగా ఎన్నికైన మండల పదాధికారులు బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు.రాబోయె స్థానిక సంస్థల ఎన్నికల గురుంచి సంస్థాగత విషయాల పై చేర్చించారు.అందరు కలసికట్టుగా పనిచేయాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడి లాగా గడపగడపకు కేంద్రంలోని బిజెపి ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలియజేస్తూ మెజారిటీ స్థానాలు భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త సంకల్పించాలన్నారు.

# ఎన్నికల సంఘం పిలుపు... ఢిల్లీకి కేటీఆర్ బృందం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలోని ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీ పర్యటనకు సిద్ధమైంది. కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) ఏర్పాటు చేసిన కీలక సమావేశంలో పాల్గొనేందుకు ఈ బృందం ఢిల్లీకి వెళ్లనుంది. రాజకీయ పార్టీలతో ఈసీఐ నిర్వహించనున్న ఈ భేటీ ఆగస్టు 5వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో జరగనుంది.
ఈ సమావేశానికి హాజరుకావాల్సిందిగా బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల సంఘం కార్యదర్శి అశ్వనీ కుమార్ మోహల్ అధికారికంగా లేఖ పంపారు. తెలంగాణ ముఖ్య ఎన్నికల అధికారి ద్వారా కూడా బీఆర్ఎస్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. కేటీఆర్ నాయకత్వంలోని ఈ బృందంలో పార్టీ సీనియర్ నేతలు, మాజీ పార్లమెంట్ సభ్యులు ఉండనున్నారు. రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత కేఆర్ సురేశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు బోయినపల్లి వినోద్ కుమార్, బాల్క సుమన్, పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఈ బృందంలో సభ్యులుగా ఉన్నారు.

## ఒక్క బటన్ తో 9.7 కోట్ల రైతుల ఖాతాలలో
# 20,500 కోట్ల రూపాయలు జమ

**క్రమం తప్పకుండా 20 విడతలుగా రైతులకు ?2000 లబ్ధి**

**రైతుల పట్ల మోదీ కి కున్న నిబద్ధతకు నిదర్శనం పీయం కిసాన్ సమ్మాన్ నిధి**

**కొందుర్గు మండల రైతుల తరపున నరేంద్ర మోడీకి ధన్యవాదాలు**

**బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి**



**ప్రజావినికిడి,(కొందుర్గు):**ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం వారణాసిలో జరిగిన కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశంలోని 9.7 కోట్ల మంది రైతులకు 20వ విడత ప్రధానమంత్రి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద 2000 రూపాయలు జమ చేయడం పట్ల కొందుర్గు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రైతుల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఉన్నటువంటి నిబద్ధతకు నిదర్శనమే క్రమం తప్పకుండా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయడమే అన్నారు.రైతుల ఆదాయం రెట్టింపు చేయడానికి మోడీజీ కంకణ బద్ధులై పనిచేస్తున్నారని, దానికిగాను ప్రతి సంవత్సరం పంటలకు మద్దతు ధరల పెంపు, ఫసల్ బీమా యోజన,ఎరువులపై సబ్సిడీ,సకాలంలో కిసాన్ సమ్మాన్ నిధి డబ్బుల విడుదల వంటి కార్యక్రమాలు అన్నదాతలకు అనేక రకాలుగా ఆసరా అవుతుందని పేర్కొన్నారు.ప్రస్తుతం జోరుగా కొనసాగుతున్న వ్యవసాయ పనులకు పీఎం కిసాన్ డబ్బులు చాలా ఉపయోగపడతాయనికొందుర్గు మండల అన్నదాతల తరపున నరేంద్ర మోడీ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మన సాధన సమితి ఆధ్వర్యంలో
## నాగోల్ చౌరస్తాలో జెండా ఎగురవేత..



ప్రజావినికిడి,(నాగోల్): మన సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రోజు నాగోల్ చౌరస్తాలో జెండా ఎగిరేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధన సమితి ప్రచార కార్యదర్శి శ్యామల యాదగిరి వంశరాజ్,కస్తూరి అశోక్,సుధాకర్పాల్గొన్నారు. అదేవిధంగా నాగోల్ ఆటో స్టాండ్ అధ్యక్షులు సిహెచ్ వెంకటేష్ నాగోల్ ఆటో స్టాండ్ ప్రధాన కార్యదర్శి రాజు, యాదవ్,సత్తయ్య యాదగిరి, ఆటో డ్రైవర్ లు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపేట బోనాల పండుగ లో పాల్గొన్న ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(కొత్తపేట):బోనాల పండుగ సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని ప్రసన్న మహంకాళి దేవాలయం నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లికి ఎల్లమ్మ తల్లికి
## బోనం సమర్పించిన అబ్దుల్లాపూర్ మెట్టు మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు వెంకటేష్..



**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్మెట్):** మండలం బలిజగూడ గ్రామంలో ఘనంగా పోచమ్మ తల్లి కి ఎల్లమ్మ తల్లికి అబ్దుల్లాపూర్మెట్ మండలం కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఉప్పు వెంకటేష్ అమ్మవారికి బోనం సమర్పించారు బలిజకుడ గ్రామ ప్రజలందరూ మండల ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవార్లను కోరుతున్నానని అమ్మవారి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నానని అన్నారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**భక్తులకు అన్నదానం చేసిన బూర్గుల సుగుణ**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది.ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం బూర్గుల గ్రామానికి చెందిన సుగుణ తన కుమారుడి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదానం చేసిన బూర్గుల సుగుణ ఆమె కుమారుడిని దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపి పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్,గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్, క్యాసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, వి.హనుమంత్ రెడ్డి,రవీందర్, నరసింహులు,సింగపాగ లక్ష్మయ్య,భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సురభి నిలయంలో గోమాతకు ప్రత్యేక పూజలు

**ధర్మాన్ని మనం రక్షిస్తే ఆ ధర్మమే మనని రక్షిస్తుంది మల్చలం మురళి - గో భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం**

**తన కుమారుడు మణిదీప్ జన్మదినం సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు గో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం గావించిన బిజెపి నాయకుడు మల్చలం మురళి**






**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని చటాన్పల్లి రైల్వే గేట్ సమీపంలోని సురభి నిలయం గోశాలలో,అసెంబ్లీ ఓబీసీ మోర్చా కన్వీనర్ మల్చలం మురళి కుమారుడు మణిదీప్ జన్మదినం సందర్భంగా గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం, గోమాతకు ఆహారాన్ని అందించడం,అక్కడికి విచ్చేసిన గోభక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, భారతీయ సంస్కృతిలో గల గోమాత మహిమను,సనాతన ధర్మంలో గల విలువలను ప్రజల మధ్య చాటిచెప్పే ప్రయత్నంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ...ప్రతి శుభకార్యం గోమాత పూజతో ప్రారంభమవాలని,పాశ్చాత్య ప్రభావాన్ని త్రికరణ శుద్ధితో విస్మరించాల్సిన అవసరం ఉందని,కేక్ కట్ వంటి సంప్రదాయ విరుద్ధ ఆచారాలకు బదులుగా మన సనాతన ధర్మాన్ని, సంప్రదాయాలను ప్రతిఫలించే విధంగా గోమాతను, తల్లిదండ్రులను,గురువులను పూజించే ఆచారాలు యువతలో పెంపొందించాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు ఒక ధార్మిక దిశానిర్దేశం ఏర్పడాలని,గోమాత రక్షణ, దేవాలయాల అభివృద్ధి,భూమాత గౌరవం వంటి అంశాలలో ప్రజల చైతన్యం పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో భారతీయత,ధర్మబద్ధత,సమాజపట్ల నిబద్ధత వంటి విలువలను నాటడం కోసం నిరంతరం కొనసాగుతాయని కూడా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు,గోభక్తులు,షాద్ నగర్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన
# చటాన్పల్లి గేట్ రహదారి

**ఈ రహదారి గుండా ప్రయాణిస్తే వాహనాలు షెడ్డుకే -గుంతల రోడ్లకు మరమ్మత్తులు చేపట్టండి**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మున్సిపాలిటీలో ఈ రహదారి గుండా రోజుకు వేల సంఖ్యలో ఈ రహదారి గుండా ఉద్యోగులు, వ్యాపారవేత్తలు విద్యార్థులు,కార్మికులు తదితరులు ప్రయాణిస్తున్నారు. ఈ గుంతల రోడ్డుతో తమ గమ్యస్థానాలను సకాలంలో చేరుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.చటాన్పల్లి గేట్ నుండి పరమేశ్వర థియేటర్ వరకు గల రహదారి గుండా ప్రయాణించాలంటే వాహనదారులు నరకాన్ని అనుభవించాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు. రోడ్డంతా గజానికో గుంతగా మారిపోయింది. ఖరీదైన వాహనాలు ఒక్కసారి ఆ రోడ్డు మీద వెళ్లగానే మెకానిక్ షెడ్డు కెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు, ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ..అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చటాన్ పల్లి బ్రిడ్జి రెండు సంవత్సరాల క్రితం నిర్మాణం పనులు మొదలుపెట్టారు.కానీ అది అర్ధాంతరంగా ప్లానింగ్ తదితర కారణాలవల్ల పనులు ఆగిపోయాయి.కానీ ఆ రహదారి గుండా ప్రయాణించే రోడ్డు తీవ్రస్థాయిలో గుంతలమయం కావడంతో తీవ్ర ఇక్కట్లు ఏర్పడ్డాయని స్థానికులు సుదీర్ఘ ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొంతమంది ప్రజలు తమ సహనాన్ని పరీక్షిస్తే బాగోదంటూ హెచ్చరిస్తున్నారు.

### ఒక చిన్న గుంత పూడ్చలేని పాలన ఎందుకు..?

రాష్ట్రంలో అభివృద్ధి పేరిట వేల కోట్ల పథకాలు చేపడుతున్నామనే ప్రకటనలు వినిపిస్తున్నా చిన్న గుంతలు పూడ్చడంలో ప్రభుత్వం,స్థానిక ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని వాహనదారులు వ్యాఖ్యానిస్తున్నారు.రోజూ ఈ మార్గంలో వందలాది వాహనాలు ప్రయాణిస్తున్నాయి.మరమ్మత్తులు చేయడం పెద్ద పని కాదు.కానీ దానికి పట్టించుకునే మనస్సు ఉందా.? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఒకసారి స్థానిక లీడర్లు ఈ రహదారి గుండా ప్రయాణిస్తే ఆ బాధ తెలుస్తుందని పలువురు వాహనదారులు అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.బ్రిడ్జి పనులు ఎప్పటికి పూర్తి అవుతాయో చెప్పలేని పరిస్థితి,తాత్కాలికంగా గుంతలు పూడ్చి వాహనదారులకు నరకయాతన నుండి విముక్తి కలిగించాలంటున్నారు.

# సిరికొండలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

## పదేళ్లలో ఒక్కగ్రామం కూడా అభివృద్ధి చెందలేదు- రాయి సెంట్రల్ సార్ మేడిలు .

**సిరికొండ ఆగస్టు 3 ప్రజావినికిడి,**

సిరికొండ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఆలయ ప్రాంగణంలో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం 52 గ్రామాలలోని, గ్రామ పటేళ్లు, రాయి సెంటర్ సార్ మెడీలు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అనుబంధ సంఘాలతో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ప్రతి గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కమిటీ సభ్యులు అందరూ కలిసి, గ్రామ పెద్దల యొక్క సలహాలు సూచనలు తీసుకున్నారు. సంవత్సరాలుగా నిరుపేదలు ఇండ్లు లేకుండా డబుల్ బెడ్ రూమ్ కోసం ఎదురు చూస్తూ కండ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందని. దశబ్ద కాలంగా పెండింగ్ ఉన్న రైతుల యొక్క రుణాలను మాపి చేసిందని, గ్రామంలోని రోడ్లు వేశారని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను గెలిపిస్తే ప్రతి గ్రామం



అభివృద్ధి చెందుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులను, భారీ మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బహుమానంగా ఇస్తామని వారు ఈ సందర్భంగా నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలోని గ్రామ పెద్దల యొక్క నిర్ణయాలను తీసుకోవడం ఇప్పటివరకు ఏ పార్టీ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ మా మాటకు పెద్దపీట వేయడం చాలా బాగుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తండాలలో నాయకులు కారోభారిలు, రాయి సెంటర్ సార్ మేడిలు నారాయణపూర్ సార్ మేడి పేందూర్. సింగు, రిమ్మ తొడసం.అమృత్ రావ్, లచ్చింపూర్ బి సిడం,కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు షేక్. ఇమామ్, మాజీ జెడ్పిటిసి చంద్రకళ రఘురాం, మైనార్టీ ప్రెసిడెంట్ రంజాన్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ బొడ్డు. నవీన్, బొడ్డు. దత్తు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పుర్క. జంగు బాపు, దుర్వా ఆనందరావు, ప్రకాష్, గ్రామ పెద్దలు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎంపీ అరవింద్ ల్యాండ్స్ నుండి పలు ఆలయాలకు సంఘ భవనాలకు నిధులు మంజూరు.

**మల్లపూర్ ఆగస్టు 3 ప్రజావినికిడి,** ఈ రోజు మల్లాపూర్ మండలం లోని ముత్యంపేట్ - ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి మల్లాపూర్- కురుమ సంఘం భవన నిర్మాణంనికివాల్గొండ - శ్రీ రామేశ్వర స్వామి దేవాలయం నిర్మాణంపాతదామరాజు పల్లి - పద్మశాలి సంఘం భవన నిర్మాణం....... కోసం ఎంపీబిల్యాండ్స్ నుండి నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు మల్లాపూర్ మండల ఇన్చార్జి శ్ర వడ్డేపల్లి శ్రీనివాసన్ మల్లాపూర్ మండల బిజెపి ప్రబారి పీసు రాజేందర్ సంఘం సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు.





# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి అమర్ నాథ్**

**జగిత్యాల ఆగస్టు 3 ప్రజావినికిడి,**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలంతా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ధర్మపురి నియోజకవర్గ సంపర్క అభియాన్ ఇంచార్జి సారంగుల అమర్ నాథ్ పేర్కొన్నారు. ఆదివారం ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం లోని పాతగూడూర్ గ్రామంలో బిజెపి కార్యకర్తలతో స్థానిక ఎన్నికల సన్నాహాక సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా విచ్చేసిన సారంగుల అమర్ నాథ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలు గా భావించి నిధులు మంజూరు చేసి, తెలంగాణలో గ్రామాల అభివృద్ధికి తోడ్పడిందని అన్నారు. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు గ్రామ పంచాయతీల కు కేంద్ర ప్రభుత్వం అందించిన నిధులేనని బిజెపి పార్టీ



కార్యకర్తలంతా గడపగడపకు ప్రచారం చేస్తూ ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. బిజెపి కార్యకర్తలు, నాయకులు గెలుపే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో కృషి చేస్తే, ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని, పార్టీ నాయకులు ఎన్నికలను సీరియస్ గా తీసుకొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి కన్నం అంజయ్య, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు,



మండల ఎన్నికల ప్రభారీ మేడవేని శ్రీనివాస్,మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావు హనుమంతరావు, మంచి కట్ల రవి, పొన్నం నరేష్, మేడిపల్లి రాజశేఖర్, గ్రామ బూత్ కమిటీల అధ్యక్షులు కొయ్యడ రజనీకాంత్, మిట్టపల్లి సాగర్, పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల పున్నం రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు జక్కుల సాగర్, జిట్టవేణి రమేష్, బిజెపి మండల పార్టీ అనుబంధ సంఘాల పదాదికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి యాజమాన్యానికి ఉత్పత్తిపై ఉన్న ఆరాటం కార్మికుల ప్రాణాలను కాపాడడంలో లేదు

**- రక్షణ కల్పించాలి, ప్రమాదాలను అరికట్టాలని ఆగస్టు 6 ఛలో మందమర్రి జీఎం కార్యాలయం ముట్టడి, ప్రజలకు, కార్మికులకు సిపిఎం పిలుపు.**

**- సంకే రవి సిపిఎం పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి**

**మంచిర్యాల ఆగస్టు 3 ప్రజావినికిడి,**



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ, విధానాల మూలంగా సింగరేణి సంస్థలో పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుంది. సింగరేణి యాజమాన్యం గొప్పలు చెప్పుకోవడం కోసం ఉత్పత్తి, లాభలపై శ్రద్ద పెట్టీ మొత్తం రక్షణ వ్యవస్థను, సూత్రాలను గాలికి వదిలేశారు. పని ప్రదేశాల్లో ఎలాంటి రక్షణ లేదు, అనేకమంది కార్మికుల ప్రాణాలు పోతున్న, గాయాల పాలౌతున్న సింగరేణి యాజమాన్యానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడ లేదని సింగరేణిలో సంస్థలో పని చేస్తున్న అన్ని విభాగాల పర్మనెంట్, కాంట్రాక్టు కార్మికుల ప్రాణాలకు రక్షణ కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం అధ్వర్యంలో ఆగస్టు 6 న ఛలో మందమర్రి జీఎం కార్యాలయం ముట్టడి చేపట్టడం జరుగుతుంది. కావున ప్రజలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని సిపిఎం మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపునిస్తున్నది. ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు

## రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు మరియు చికెన్ సెంటర్లు లో తనిఖీలు.. జరిమానాలు







**కోరుట్ల, ఆగస్టు 3 ప్రజావినికిడి,**

కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్లు మరియు చికెన్ సెంటర్లు లో తనిఖీలు నిల్వ ఉంచిన పదార్థాలు మరియు నిషేధిత ప్లాస్టిక్ వాడకంపై పుర అధికారులు ఈరోజు తనిఖీ చేపట్టారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడుతున్న రెస్టారెంట్లు చికెన్ సెంటర్లు మరియు టిఫిన్ సెంటర్లు లకి అకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ మరియు నిలువ ఉంచిన పదార్థాలు ను స్వాధీనం పరుచుకొని సుమారుగా 13,500/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుంది మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలి అని ఆయన తెలపడం జరిగింది. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో %వాఔవీ%-2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడును. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు బాలే అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు మధు, రాహుల్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది , రమేష్,హేమంత్, మరియు జవాన్ రమేష్ మరియు రాజేష్ పాల్గొన్నారు.

# జిన్నారం కాలనీలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనాల వేడుకలు





**ప్రజావినికిడి,(అబ్దుల్లాపూర్ మెట్టు):** జిన్నారం కాలనీలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనం సమర్పించిన మాజీ ఎంపీటీసీ టు తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ అబ్దుల్లాపూర్ మెట్టు జిన్నారం కాలనీలో పోచమ్మ తల్లికి ఘనంగా బోనం సమర్పించిన మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్ అమ్మవారికి బోనం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులు మా కుటుంబం పై ఉండాలని కోరుకుంటూ అబ్దుల్లాపూర్ మెట్టు ప్రజలు జిన్నారం కాలనీ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నానని తెలిపారు అదేవిధంగా అమ్మవారి ఆశీస్సులతో మరొక్కసారి కాలనీ ప్రజలకు ప్రజా సేవ చేయడానికి మీ ముందుకు వస్తానని మీరందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్టు మాజీ ఉపసర్పంచి తూర్పునూరి ప్రవీణ్ గౌడ్,బుర్ర గోవర్ధన్ గౌడ్ కాలనీ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని బలోపేతం చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదు

**మంచిర్యాల ఆగస్టు 3 ప్రజావినికిడి,:**

పి.డి.ఎస్.యూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశలు నగరంలో కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్ లో జరిగాయి. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఎస్వి శ్రీకాంత్ పొడపంగి నాగరాజు మాట్లాడుతూ.. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం దానికి భిన్నంగా పాలన కొనసాగిస్తుంది, ఎన్నికల కు ముందు విద్యారంగానికి అనేక హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తూ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తుంది. ఈ విద్యాసంస్థల్లో లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయకపోవడం వలన విద్య పేద, బడుగు, బలహీన వర్గాలకు భారంగా మారింది. అనుమతి లేకుండా నడుపుతున్న పాఠశాలలపై చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించినట్టు విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని ప్రకటించిన హామీని తుంగలో తొక్కింది. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని చెప్పి నేడు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం లేదు విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం చెప్పుకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రిని కూడా నియమించకుండా తన దగ్గర ఉంచుకొని నియంత పాలనను కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు సుమారు 8000 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్, కాస్మోటిక్ చార్జెస్




విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. విద్యా సంవత్సరం పూర్తయిన విద్యార్థులు తమ సర్టిఫికెట్స్ తీసుకోవడం కోసం అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, తక్షణమే పెండింగ్ లో ఉన్న పీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న డీఈవో, ఎంఈఓ, టీచర్ పోస్టులను భర్తీ చేయాలని గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి, ఫుడ్ పాయిజన్ జరిగి మరణించిన విద్యార్థుల మరణాలపై న్యాయ విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు, నూతన జాతీయ విద్య విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి అమలు చేయొద్దని డిమాండ్ చేశారు. పై సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తాం, మీ ప్రజాప్రతినిధులను గ్రామాలలో అడ్డుకుంటామని, ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడి ఎస్ యూ జాతీయ నాయకులు పి మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోవనగిరి మధు, జన్నారపు రాజేశ్వర్, డి శ్రీకాంత్, వి సంతోష్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు గౌతమ్ కుమార్, జి మస్తాన్, జె తిరుపతి, జి అజయ్ , డి ప్రణయ్, కే శ్రీనివాస్, కోశాధికారి రాణా ప్రతాప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రిన్స్, ఎం నాగరాజు, తీగల శ్యామ్, ఝాన్సీ, దీపాలక్ష్మి , గణేష్ , సందీప్, వెంకటేష్, రాజేష్ , మహేష్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఎఫెక్ట్..
# 'తమిళనాట 6.5 లక్షల కొత్త ఓటర్లు'

**ఢిల్లీ:** ఓటర్ లిస్టు విషయంలో ఎన్నికల సంఘంపై ఇప్పటికే ప్రతిపక్ష పార్టీ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న వేళ కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం మరో బాంబు పేల్చారు. తమిళనాడులో ఏకంగా 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారని చెప్పుకొచ్చారు. దీంతో ఓటర్ లిస్ట్‌పై కొత్త చర్చ మొదలైంది.



బీహార్‌లో ఎన్నికల సంఘం నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడులో కూడా ఓటర్ల సంఖ్య పెరిగిందని కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం తెలిపారు. తాజాగా చిదంబరం ట్విట్టర్ వేదికగా.. 'ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత ఆసక్తికరంగా మారుతోంది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదంలో ఉండగా.. తమిళనాడులో మాత్రం 6.5 లక్షల మంది ఓటర్లు పెరిగారు. ఇది ఆందోళనకరమైన చర్య. చట్టవిరుద్ధమైనది. పెరిగిన ఓటర్లను శాశ్వత వలస కార్మికులు అని పిలిస్తే అసలైన వలస కార్మికులను అవమానించినట్లు అవుతుంది. తమిళనాడు ఓటర్లు తమకు నచ్చిన ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశం లేకుండా చేసేందుకు ఓట్ల పెంపుదల జరిగింది. ఎన్నికల సంఘం తన అధికారాలను దుర్వినియోగం చేస్తోంది. రాష్ట్రాల ఎన్నికల విధానాలను మార్చేందుకు ఈసీ ప్రయత్నిస్తోంది. ఈ అధికార దుర్వినియోగాన్ని రాజకీయంగా, చట్టబద్ధంగా ఎదుర్కోవాల్సిందే' అని పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడికి శాశ్వత నివాసం ఉన్న ఏ రాష్ట్రంలోనైనా నివసించడానికి, పని చేయడానికి హక్కు ఉంది. అది స్పష్టంగా సరైనది. బీహార్ ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న లక్షల మంది వ్యక్తులు రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు. కాబట్టి వారిని మినహాయించాలని ఎన్నికల సంఘం ఎలా నిర్ణయానికి వచ్చింది?. ఒక వ్యక్తి ఒక రాష్ట్రం నుండి శాశ్వతంగా వలస వెళ్లారు అని నిర్ధారణకు రాక ముందే, ప్రతి కేసుపై సమగ్ర విచారణ నిర్వహించకూడదా?. సామూహిక ఓటుహక్కుల తొలగింపు అనేది తీవ్రమైన సమస్య, అందుకే సుప్రీంకోర్టు పిటిషన్లను విచారిస్తోంది' అంటూ చెప్పుకొచ్చారు. ఈ క్రమంలోనే చిదంబరం తన పోస్టుకు తమిళనాడు ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ట్యాగ్ చేశారు. తమిళనాడు ఓటరు జాబితాలో వలస కార్మికులను చేర్చడంపై అధికార డీఎంకేతో పాటు ప్రాంతీయ పార్టీలు కూడా ఆందోళన వ్యక్తం చేశాయి.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కేంద్రం గుడ్‌న్యూస్..
# 35 రకాల మందుల ధరలు తగ్గిస్తూ నిర్ణయం..!

దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి కేంద్రం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా 35 రకాల మందుల ధరలను తగ్గించింది. దేశ ప్రజలకు ప్రజలకు మందులను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో, జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ ప్రముఖ ఫార్మాస్యూటికల్ కంపెనీలు విక్రయిస్తున్న 35 ఔషధాల రిటైల్ ధరలను తగ్గించింది. ఈ ఒంటినొప్పులు, గుండెసంబంధిత, మధుమేహం, మానసిక వ్యాధుల చికిత్సకు ఉపయోగించే ఔషధాలపై తగ్గింపు వర్తించనున్నది. దాంతో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఊరట కలుగన్నుది. ఈ మేరకు రసాయనాలు-ఎరువుల మంత్రిత్వ శాఖ ఈ ఉత్తర్వుల ను మేరకు జారీ చేసింది. యేసిలోఫెనాక్, పారాసెటమాల్, ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ ఫిక్స్‌డ్-డోస్ కాంబినేషన్, అమోక్సిసిలిన్-పొటాషియం క్లావ్యులానేట్, అటోర్వాస్టాటిన్, ఎంపాగ్లిఫ్లోజిన్, సిటాగ్లిప్టిన్, మెట్‌ఫార్మిన్ వంటి మందులున్నాయి. డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ విక్రయించే యేసిలోఫెనాక్-పారాసెటమాల్-ట్రిప్సిన్ కైమోట్రిప్సిన్ మాత్ర ధరను



రూ.13గా నిర్ణయించింది. క్యాడిలా ఫార్మాస్యూటికల్స్ విక్రయించే అదే ఫార్ములేషన్ ధరను 15.01గా పేర్కొంది. గుండె సంబంధిత వ్యాధులున్న వారు విస్తృతంగా వాడే మెడిసిన్ అయిన అటోర్వాస్టాటిన్ 40 %ఎన్ల% ం క్లోపీడొగ్రెల్ 75 %ఎన్ల% మాత్రల ధరలను రూ.25.61గా నిర్ణయించింది. చిన్నపిల్లలకు ఉపయోగించే సెఫిక్సిమ్, పారాసెటమాల్ ఓరల్ సస్పెన్షన్, విటామిన్ డీ లోపం ఉన్న వారిలో వాడే కోలికాల్సిఫెరాల్ డ్రాప్స్, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్ ధర రూ.31.77కి తగ్గించింది. రిటైర్లు, డీలర్లు అందరూ మెడికల్ షాపుల్లో తాజా ధరల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించింది. ఎక్కువకు ధరకు ఆయా మందులను విక్రయిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఔషధ ధరల నియంత్రణ ఆర్డినెన్స్ 2013, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 ప్రకారం జరిమానాలు విధించనున్నట్లు తెలిపింది. ఆయా మెడిసిన్ల ధరలు మినహాయించామని.. అదనంగా జీఎస్టీని చెల్లించాల్సి ఉంటుందని పేర్కొంది. ఔషధ తయారీ కంపెనీలు కొత్త ధరల జాబితాను ఇంటిగ్రేటెడ్ ఫార్మాస్యూటికల్ డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో అప్‌డేట్ చేసి.. ఎన్‌పీపీఏ, రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్స్‌కు సమర్పించాలని ఆదేశించింది. తాజా ఆదేశాలతో ఆయా ఔషధాలపై ఇప్పటికే ఉన్న ధరల ఉత్తర్వులు రద్దయినట్లు స్పష్టం చేసింది.

# అసహజ మరణాల రికార్డులు డిలీట్
# ధర్మస్థలలో మరో షాకింగ్ విషయం

**ఇంటర్నెట్ డెస్క్:** ధర్మస్థలలో దాదాపు 15 ఏళ్లలో చోటుచేసుకొన్న అసహజ మరణాల రికార్డులు మాయం అయ్యాయి. ఈ విషయాన్ని సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు వెలుగులోకి తీసుకొచ్చారు. తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను పూడ్చానని ఓ పారిశుద్ధ్య కార్మికుడి ప్రకటన సంచలనం సృష్టిస్తున్న వేళ ఈ విషయం బయటకు రావడం గమనార్హం. బెళ్తంగడి పోలీసులు 2000-2015 మధ్య అసహజ మరణాల రికార్డును ఓ పద్ధతి ప్రకారం తొలగించినట్లు ఆర్టీఐ కింద చేసిన దరఖాస్తులో వెల్లడైంది. ఈ మేరకు అన్ నేచురల్ డెత్ రిజిస్టర్‌లో ఆ వివరాలు ఉన్నాయని ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఇదే సమయంలో పెద్ద సంఖ్యలో అనుమానాస్పద, లెక్కలోకి రాని మరణాలు చోటు చేసుకొన్నట్లు ఆరోపణలున్నాయి. తాజాగా ఆర్టీఐ కార్యకర్త జయంత్ సిట్ వద్ద ఫిర్యాదు చేశారు. ఓ యువతి మృతదేహాన్ని అక్రమంగా పాతిపెట్టడం తాను చూశానని.. అధికారులు కూడా అక్కడే ఉన్నారని దానిలో



పేర్కొన్నారు. దీంతో సిట్ ఫిర్యాదు నమోదు చేసి.. ఆ మృతదేహాన్ని వెలికి తీయాల్సి ఉంది. పోలీసుల పనితీరు తెలుసుకోవడానికి జయంత్ చాలా కాలం నుంచి ఆర్టీఐని వాడుకొంటున్నారు. ఆచూకీ గల్లంతైన వ్యక్తులు, వారి ఫొటోలను తాను చాలా కాలం క్రితమే బెళ్తంగడి పోలీసులను అడిగినట్లు చెప్పారు. కానీ, తమ వద్ద ఉన్న పత్రాలు, పోస్టుమార్టం రిపోర్టులు, వాల్‌పోస్టర్లు, నోటీసులు, ఫొటోగ్రాఫ్‌లు సాధారణ పరిపాలన పరమైన ఆదేశాల మేరకు నాశనం చేసినట్లు వారు చెప్పారన్నారు. దీంతో ఆగస్టు 2వ తేదీన సిట్ వద్ద ఫిర్యాదు నమోదు చేసినట్లు చెప్పారు. గతంలో ఓ యువతి మృతదేహం పోలీసులకు లభించగా.. దానిని నిబంధనలు ఉల్లంఘించి ఘోరంగా పాతిపెట్టారన్నారు. ఇప్పుడు మృతదేహ అవశేషాలు దొరికినా.. వాటిని ఎవరితో పోలుస్తారని ప్రశ్నించారు. ధర్మస్థలలో తాను వందకు పైగా యువతులు, మహిళల మృతదేహాలను ఖననం చేశానని ప్రకటించిన ఒకప్పటి పారిశుద్ధ్య కార్మికుడు చూపించిన తొమ్మిది, పదో పాయింట్లలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు తవ్వకాలు కొనసాగాయి. తొమ్మిదో ప్రాంతంలోనే తాను ఏడు మృతదేహాలను ఖననం చేశానని చెప్పడంతో కార్మికుల సాయంతో మధ్యాహ్నం వరకు మెల్లగా తవ్వకాలు చేయించారు. అక్కడ ఏమీ కనిపించకపోవడంతో మినీ బుల్డోజర్‌తో పనులు చేయించారు. అక్కడా ఏమీ లభించకపోవడంతో, పదో ప్రాంతానికి వెళ్లి తవ్వకాలు కొనసాగించారు.

# 'రెండు రూపాయల డాక్టర్' ఇకలేరు

**తిరువనంతపురం:** పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నిస్వార్థ సేవకుడు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ అలియాస్ 'రెండు రూపాయల డాక్టర్' ఆదివారం (ఆగస్టు 3న) కన్నుమూశారు. ఉత్తర కేరళలోని కన్నూర్‌లో వేలాది మంది జీవితాల్లో నిస్వార్థ సేవ చేసిన డాక్టర్ గోపాల్ పేదలు,అణగారిన ప్రజలకు దశాబ్దాలుగా(ఒక దశాబ్దం అంటే 10ఏళ్లు) రెండు రూపాయిలకే వైద్యం అందించారు. డాక్టర్ ఏకే రైరూ గోపాల్ 50 ఏళ్ల పాటు అతి తక్కువకే రూ.2కే వైద్యం చేసేవారు. అందుకే ఆయనను అందరూ 'రెండు రూపాయల డాక్టర్..రెండు రూపాయల డాక్టర్' అని పిలుస్తుంటారు. ఇతర డాక్టర్లు ఒక్క ఓపీకి వందల్లో ఛార్జ్ చేస్తుంటే డాక్టర్ గోపాల్ మాత్రం పేషెంట్ స్థోమతను బట్టి రూ.40, రూ.50 మాత్రమే తీసుకునేవారు. అలా వైద్యం ఖరీదైన తరుణంలో డాక్టర్ గోపాల్ మాత్రం వైద్యంలో దాతృత్వం, నీతికి చిహ్నంగా నిలిచారు. వైద్యుడిగా సేవలందిస్తుండగా.. ఓ రోగి దారుణమైన పరిస్థితిని చూసి చలించిపోయారు. అలా ఆయన ప్రయాణం స్వచ్ఛంద సేవతో ప్రారంభమైంది. నాటి నుంచి ముఖ్యంగా రోజువారి దినసరి కూలీలు, విద్యార్థులకు, పేదలకు అందుబాటులో సరసమైన వైద్యాన్ని అందించేందుకు తనని తాను అంకితం చేసుకున్నారు. విధులు నిర్వహించే సమయంలో తన మిత్రులు, కుటుంబ సభ్యులు,ఇంకెవరైనా తనని కలిసేందుకు వస్తే రోగులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు.. తన ఇంటి గేటుకు ఓ బోర్డు తగిలలించారు. ఆ బోర్డులో రోగులకు చికిత్స చేసే సమయంలో తనకోసం ఎవరూ రావొచ్చద్దు. ఒక వేళ రావాలని ప్రయత్నం చేస్తారేమో.. రావద్దు. చిరునవ్వుతో తిరిగి వెనక్కి వెళ్లిపోండి అని రాసి ఉంచారు. అంతలా తన వైద్య సేవల్ని అందించడంలో నిమగ్నమయ్యేవారు.

**ఆయన ఎందుకంత ప్రత్యేకం**

50 సంవత్సరాలకు పైగా వైద్య రంగంలో సేవ చేసిన ఆయన రూ.2 రూపాయలకే వైద్యం పొందేలా అవకాశం కల్పించారు. దినసరి కూలీలను దృష్టిలో ఉంచుకొని ప్రతి రోజూ అర్ధరాత్రి 2:15 నుండే రోగుల కోసం వైద్య సేవలు ప్రారంభించి.. ఇలా ప్రతి రోజు 300-400 మంది వరకు రోగులకు చికిత్స అందించేవారు. తక్కువ ఖర్చుతో అందుబాటులో ఉండే మందులే సూచించేవారు. గోపాల్‌కు తోడుగా ఆయన సతీమణి డాక్టర్ శకుంతల, సహాయకులు మందులు పంపిణీ చేయడంలో సహాయపడేవారు.

**డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను**

డాక్టర్ గోపాల్ చేసిన సేవలకు గాను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నుండి కేరళలో ఉత్తమ ఫ్యామిలీ డాక్టర్ అవార్డు పొందారు. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆయన



సేవలను ప్రశంసిస్తూ "ప్రజల డాక్టర్" అని అభివర్ణించారు. ఆయన దగ్గరకు వెళ్లడం అంటే మందు (మెడిసిన్) కోసం కాదు, ప్రేమ కోసం అని స్థానికులు చెబుతుండగా..'ఆయనను కలిస్తే ఎలాంటి అనారోగ్య సమస్య అయినా ఇట్టే తగ్గిపోతుందనేది రోగుల నమ్మకం. డాక్టర్ గోపాల్ తదనంతరంతో ఆయన సోదరులు డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ రాజగోపాల్‌లు వైద్య సేవల్ని కొనసాగించనున్నారు.

## నితిన్ గడ్కరీ ఇంటికి బాంబు బెదిరింపు..



**నాగపూర్:** ఇటీవలి కాలంలో బాంబు బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం తీవ్ర కలకలం సృష్టిస్తున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ నివాసానికి బాంబు బెదిరింపు రావడం సంచలనంగా మారింది. దీంతో, రంగంలోకి దిగిన పోలీసులు.. గాలింపు చర్యలు చేపట్టారు. వివరాల ప్రకారం.. మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఉన్న నితిన్ గడ్కరీ నివాసంలో బాంబు పెట్టినట్లు ఓ వ్యక్తి.. పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. దీంతో, అప్రమత్తమైన పోలీసులు, బాంబ్‌స్క్వాడ్.. గడ్కరీ ఇంట్లో గాలింపు చర్యలు చేపట్టారు. సోదాల తర్వాత ఎటువంటి పేలుడు పదార్థాలు దొరకకపోవడంతో అది నకిలీ బెదిరింపు అని తేల్చారు. అనంతరం ఫోన్ నంబర్ ఆధారంగా గంటల వ్యవధిలోనే పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. నకిలీ బెదిరింపు కాల్ చేసిన వ్యక్తిని నాగ్‌పూర్ తులసి బాగ్ రోడ్‌లోని మద్యం దుకాణంలో పనిచేసే ఉమేష్ విష్ణు రౌత్‌గా గుర్తించామన్నారు. బెదిరింపు కాల్ చేయడానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతోందన్నారు.

## ఆయనకు ఏమైనా కారణాలుండొచ్చు



**ఢిల్లీ:** ఓ వైపు భారత్‌ను మిత్రదేశం అంటూనే మన ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీ (నిర్వీర్యమైన ఆర్థిక వ్యవస్థ)లను మరింత దిగజార్చుకోనీయండంటూ వ్యాఖ్యానించారు. వీటిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలను రాహుల్ సమర్థించడంపై ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ..కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలకు మద్దతివ్వడానికి రాహుల్‌కు మరేమైనా కారణాలు ఉండొచ్చన్నారు. అయితే, రాహుల్ అభిప్రాయంపై తాను ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదన్నారు. భారత్- అమెరికా సంబంధాలపై థరూర్ మాట్లాడుతూ.. వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా వాషింగ్టన్ న్యూఢిల్లీకి చాలా ముఖ్యమైందన్నారు. ఎందుకంటే భారత్ నుంచి అమెరికాకు దాదాపు 90 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతున్నాయన్నారు. ఇరుదేశాల మధ్య సముచిత వాణిజ్య ఒప్పందం కుదిరేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా ఇటీవల థరూర్‌కు కాంగ్రెస్ పార్టీకి మధ్య అభిప్రాయభేదాలు తెరపైకి వస్తున్నాయి. ఆయన వ్యవహార శైలిపై సొంత పార్టీలో అసంతృప్తి పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్‌పై థరూర్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తుందనే కారణం చూపుతూ.. భారత నుంచి దిగుమతులపై ట్రంప్ 25శాతం సుంకాలతో పాటు పెనాల్టీలు విధించారు. ఈ క్రమంలోనే రష్యాతో భారత్ ఎలాంటి వాణిజ్యం చేసుకున్నా తనకు సంబంధం లేదన్నారు. ఇరు దేశాలు ఆర్థికవ్యవస్థలను మరింత పతనం చేసుకుంటున్నాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఆయన వ్యాఖ్యలను సమర్థించారు. దీనిపై భారత ప్రధాని మోదీ ఘాటుగా స్పందించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే దిశగా భారత్ పరుగులు పెడుతోందన్నారు. అంతేకాదు.. ట్రంప్ టారిఫ్‌ల వేళ స్వదేశీ ఉత్పత్తులను పెంచాలంటూ పిలుపునిచ్చారు.

## మూడో రోజుకు చేరిన ఆపరేషన్ అఖల్

**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల అంతుచూసేందుకునే భద్రతా దళాలు చేపట్టిన ఆపరేషన్ అఖల్ మూడో రోజుకు చేరింది. ఈ ఆపరేషన్‌లో ఇప్పటివరకు ఆరుగురు ముష్కరులు హతమయ్యారు. ఓ జవాన్ గాయపడ్డారు. ఆపరేషన్ అఖల్ శుక్రవారం ప్రారంభమైన విషయం తెలిసిందే.



కుల్గాం జిల్లాలోని అఖల్ అటవీ ప్రాంతంలో టెర్రరిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు, స్థానిక పోలీసులు ఆగస్టు 1న గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య శనివారం రోజంతా కాల్పులు కొనసాగాయాయి. ఈ సందర్భంగా ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరోవైపు ముష్కరుల కాల్పుల్లో సీఆర్‌పీఎఫ్ జవాన్ గాయపడ్డారు. మృతులు ఉగ్రవాదులు నిషేధిత లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని అధికారులు తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడికి టీఆర్‌ఎఫ్ బాధ్యత వహించిన విషయం తెలిసిందే. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది పర్యాటకులు మరణించారు.

## మాలేగావ్ పేలుళ్లు కాంగ్రెస్ కుట్ర
## మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్

**ఇంటర్నెట్‌డెస్క్:** మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన భాజపా మాజీ ఎంపీ ప్రజ్ఞా ఠాకూర్ ఆదివారం భోపాల్ చేరుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 2008 మాలేగావ్ పేలుళ్లు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రగా అభివర్ణించారు. పార్టీ ఓటు బ్యాంకును సంతృప్తి పరచడానికి, ఈ కేసులో భాజపాను ఇరికించడానికి కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. ఈ కేసును దేశద్రోహం కింద విచారించాలని డిమాండ్ చేశారు. ఆనాటి పేలుళ్లకు భాజపాను కారణంగా చూపాలని ప్రయత్నాలు చేసిన వారికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని అన్నారు. కాంగ్రెస్‌వి మతతత్వ రాజకీయాలని.. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసుల్లో ఇరికించి.. జైళ్లలో హింసించేవారని ఆరోపించారు. మాలేగావ్ పేలుడు కేసులో నిర్దోషిగా విడుదలైన అనంతరం శనివారం ప్రజ్ఞా ఠాకూర్ మాట్లాడుతూ.. కేసు విచారణ సమయంలో దర్యాప్తు అధికారులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్లు చెప్పాలని తనపై ఒత్తిడి తెచ్చారని ఆమె ఆరోపించారు. అయితే అవన్నీ అబద్ధాలు కావడంతో తాను ఏమీ చెప్పలేదన్నారు.

# ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు

## గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్.



రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టను మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్ లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్ప లేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్

## 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటా




రూ.1కే సరికొత్త 4జీ ప్లాన్ ప్రకటించిన బీఎస్ఎన్ఎల్.. 30 రోజుల వ్యాలిడిటీ, రోజుకు 2జీబీ డేటాభారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ వినియోగదారుల కోసం అద్భుతమైన ఆఫర్‌ను ప్రకటించింది. భారతదేశ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వరంగ టెలికాం సంస్థ ప్రత్యేకంగా 'ఫ్రీడమ్ ప్లాన్' పేరుతో కొత్త ఆఫర్‌ను ప్రకటించింది. ఈ ప్లాన్ కింద వినియోగదారులు కేవలం రూపాయికే 30 రోజుల పాటు 4జీ సేవలను పొందే వీలు కల్పిస్తున్నది. అయితే, పరిమిత కాలం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇటీవలే బీఎస్ఎన్ఎల్ దేశవ్యాప్తంగా తన స్వదేశీ 4జీ నెట్‌వర్క్‌ను విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసింది. ఈ ఫ్రీడమ్ ప్లాన్‌లో భాగంగా వినియోగదారులకు అపరిమిత లోకల్-ఎస్టీడీ కాల్స్, రోజుకు 2జీబీ హైస్పీడ్ డేటా, రోజుకు వంద ఎస్ఎంఎస్‌లు, ఉచితంగా సిమ్ సైతం లభిస్తుంది. ఈ ఆఫర్ ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉంటుందని ప్రభుత్వరంగ సంస్థ తెలిపింది. ఈ ఆఫర్ కోసం యూజర్లు సమీపంలోని బీఎస్ఎన్ఎల్ ఔట్‌లెట్‌కు వెళ్లి కొత్త కనెక్షన్ తీసుకోవాల్సి ఉంటుందని.. రూపాయి చెల్లించి ప్లాన్‌ను యాక్టివేట్ చేసుకోవచ్చని పేర్కొంది. అయితే, ఈ ప్లాన్‌లో కీలక కేవలంలో కొత్తగా బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకునే వారికి మాత్రమే వర్తించనున్నది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్ సేవలు వాడుతున్న లేదంటే ఇతర నెట్‌వర్క్ నుంచి పోర్ట్ అవ్వాలనుకునే వారికి ఈ ఆఫర్ వర్తించదని స్పష్టం చేసింది. ఈ ప్లాన్ ముగిసిన తర్వాత మిగతా సేవలను కొనసాగించేందుకు తప్పనిసరిగా రెగ్యులర్ ప్లాన్స్‌లో ఏదో ఒకదాన్ని రీచార్జ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ప్రస్తుతం బీఎస్ఎన్ఎల్‌లో రూ.147 ప్లాన్‌తో రీచార్జ్ చేస్తే అన్‌లిమిటెడ్ కాల్స్‌తో పాటు రోజుకు 2జీబీ డేటా లభిస్తుంది. బీఎస్ఎన్ఎల్ టైర్-2, టైర్-3 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నం చేస్తు న్నది. ఇందులో భాగంగా మేకిన్ ఇండియాలో భాగంగా తయారు చేసిన స్వదేశీ 4జీ టెక్నాలజీని వినియోగిస్తున్నది. డిజిటల్ ఇండియా దిశగా కీలక అడుగుగా పేర్కొం టున్నారు. దేశవ్యాప్తంగా లక్షకుపైగా టవర్లు ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా వంటి ప్రైవేట్ సంస్థలు రూ.349, రూ.379, రూ.399లకు 4జీ ప్లాన్స్‌ని అందిస్తుండగా.. బీఎస్ఎన్ఎల్ మాత్రమే రూపాయికే కొత్త ప్లాన్ తీసుకువచ్చి ప్రైవేట్ సంస్థలకు షాక్ ఇచ్చింది. గమనించదగ్గ విషయం ఏంటంటే.. ప్రైవేట్ టెలికాం కంపెనీలు 5జీ సేవలతో పాటు ఓటీటీ యాప్‌లను కూడా ఉచితంగా అందిస్తున్నప్పటికీ.. బీఎస్ఎన్ఎల్ ప్రస్తుతం కేవలం 4జీ సేవలకే పరిమితమైంది. ఇటీవలి కాలంలో కేంద్ర టెలికాం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా బీఎస్ఎన్ఎల్ మొబైల్ సేవల బిజినెస్‌ను వచ్చే ఏడాది 50శాతంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. యాక్టివేట్ చేసుకోవచ్చని ఎంటర్‌ప్రైజ్ బిజినెస్‌ను 25-30శాతానికి, ఫిక్స్‌డ్ లైన్ బిజినెస్‌ను 15-20శాతం వరకు పెంచాలని సూచించారు.

# వరంగల్‌లో అథ్లెటిక్స్ జోష్ జేఎన్ఎస్‌లో

## ఉత్సాహంగా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్





హనుమకొండ రస్తా, ఆగస్టు 3: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11వ తెలంగాణ స్టేట్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ ఉత్సాహంగా జరిగాయి. అండర్-14, 16, 18, 20 బాయ్స్ అండ్ గర్ల్స్?, మెన్ అండ్ ఉమెన్స్?కు నిర్వహించిన ఈ పోటీల్లో 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారు. రెండు రోజుల ఈ పోటీల్లో అథ్లెట్లు సింథటిక్ ట్రాక్‌పై పరుగులు తీసి ప్రతిభ కనబర్చారు. బంగారు పతకమే లక్ష్యంగా బరిలోకి దిగారు. విజయం సాధించాలనే పట్టుదలతో చివరివరకు ఎంతో పోరాడారు. పోటీలకు ముఖ్యఅతిథు లుగా ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు పాల్గొని జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజులలో వరంగల్ క్రీడారంగానికి హబ్‌గా మారుతుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్? స్కూల్ ఏర్పాటు చేయాలని కోరిన వెంటనే సీఎం స్పందించిన చెప్పారు. ఈ సంవత్సరం నుంచే క్రీడా తరగతులు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన చెప్పారు. ఈ ప్రభుత్వం విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు కేటాయించిందన్నారు. చరిత్రలో ఎన్నడూలేనివిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన క్రికెట్ స్టేడియం ఏర్పాటు జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. వరంగల్ వేదికగా రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం అభినందనీయం, స్థానికంగా ఎలాంటి అవసరమున్నా, నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ విద్యా, వైద్యం, వ్యవసాయంతో పాటు ముఖ్యంగా క్రీడారంగంపై ప్రత్యేక దృష్టిసారించినట్లు, ఎమ్మెల్యేలు అందరం ప్రత్యేక దృష్టితో క్రీడా అభివృద్ధికి చర్యలు తీసుకుం టున్నట్లు తెలిపారు. అనంతరంఅందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి 5000 మీటర్ల పరుగుపందెంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో గెలుపొందిన క్రీడాకారులకు వారు బహుమతులను అంద జేశారు. తెలంగాణ అథ్లెటిక్స్??? అసోసి యేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి మాట్లా డుతూ 33 జిల్లాల నుంచి 1400 మంది అథ్లెట్లు పాల్గొన్నారని, వారికి భోజన, వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అందరం ప్రత్యేక దృష్టితో క్రీడాభివృద్ధికి అథ్లెట్లు ఉత్సాహంగా పాల్గొని పతకాలు సాధించేందుకు పట్టుదలతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి గుగులోతు అశోక్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పగిడాల వెంకటేశ్వర్‌రెడ్డి, బిర్లా ఓపెన్ మైండ్స్?? డైరెక్టర్ నిషాంత్, కోచ్‌లు శ్రీమన్నారాయణ, నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు ఐలి చంద్రమోహన్, మంచిర్యాల సెక్రటరీ మారయ్య పాల్గొన్నారు.

# ఎలాన్ మస్క్ టెస్లా కంపెనీకి

## ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా



అగ్రరాజ్యం అమెరికా కు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ కంపెనీ టెస్లా కు ఫ్లోరిడా కోరు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదానికి సంబంధించి అప్పట్లో టెస్లా కంపెనీ పై కేసు నమోదైంది. టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లో లోపంవల్లే ఆ ప్రమాదం జరిగిందని తాజాగా ఫ్లోరిడా కోర్టు తేల్చింది. బాధిత కుటుంబానికి 240 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీలో సుమారుగా రూ.1,996 కోట్లు) చెల్లించాలని టెస్లాను ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019 లో ఒక రోడ్డు ప్రమాదం జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమధ్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉండటంతో జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. దాంతో ఆ కారు అదుపు తప్పి పక్కనే పార్క్‌చేసి ఉన్న మరో కారును ఢీకొట్టింది. ఆపై ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘట నపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయి ంచాయి. సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమా దానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు కారు యజమానిని ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన కోర్టు.. ఆ మొత్తం పరిహారంలో 242 మిలియన్ డాలర్లను టెస్లా కంపెనీ చెల్లించాలని తన ఆదేశాల్లో పేర్కొన్నది. ప్రమాదానికి కారకుడైన కారు యజమాని మిగతా మొత్తం చెల్లించాలని స్పష్టంచేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై పై కోర్టులో అప్పీల్ చేయనున్నట్లు టెస్లా సంస్థ తెలిపింది.

# యూపీఐలో వచ్చిన మార్పులేమిటంటే




మీరు ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి డిజిటల్ చెల్లింపుల యాప్‌లు వాడుతున్నారా..? ఈ యాప్‌ల ద్వారా యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) సేవలను వినియోగించుకుంటున్నారా..? అయితే, ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఈ నెల 1 నుంచే యూపీఐ సేవల్లో కొన్ని మార్పులు వచ్చా యి. అయితే, ఈ మార్పులతో రోజువారీ చెల్లిం పులపై ఎలాంటి ప్రభావం ఉండనప్పటికీ, యూపీఐ సేవల వినియోగంపైన మాత్రం యూ పీఐ అభివృద్ధి, నిర్వహణ సంస్థ నేషనల్ పేమెం ట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కొన్ని పరిమితులను విధించింది. ఆ వివరాలు. .బ్యాంక్ బ్యాలెన్స్‌ఇప్పటివరకు విని యోగదా రులకు యూపీఐ ద్వారా అనుస ంధానిత బ్యాంకు ఖాతాలో ఎంత నగదు ఉం దని ఎన్ని సార్లైనా పరిశీలించే వెసులుబాటు ఉంది. తాజాగా ఈ సేవలపై ఎన్‌పీసీఐ పరిమితి విధించింది. ఈ నెల 1 నుంచి ఒక్కో యూపీఐ యాప్ నుంచి రోజులో 50 సార్లు మాత్రమే బ్యాంకు అకౌంట్‌లోని బ్యాలెన్స్‌ను చెక్ చేసుకునే వీలుంటుంది. అత్యధిక లావా దేవీలు చోటు చేసుకునే సమయాల్లో వ్యవస్థపై ఒత్తిడిని తగ్గించేందుకు ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసు కుంది. అయితే, యూపీఐ యాప్ నుంచి జరిపే ప్రతి చెల్లింపు పూర్తయ్యాక మీ ఖాతాలో నిల్వ ఎంత మిగిలి ఉందనేది వెంటనే చూడగ లుగు తారు. ఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాల క (ఆటోమెటిక్) చెల్లింపులు లేదా నెలవారీ ఈఎంఐ, ఓటీటీల సబ్‌స్క్రిప్షన్ పునరుద్ధరణ, మ్యూచువల్ ఫండ్ పథకాల్లో క్రమానుగత పెట్టు బడులు (సిప్) వంటి పునరావృత చెల్లింపులను ఇకపై ఉదయం 10 గంటలకు ముందుఆటో చెల్లింపులువర్తకులకు స్వయం చాల క లేదా రాత్రి 9.30 గంటల తర్వాతే ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఎన్‌పీసీఐ తెలిపింది. వ్యవస్థపై లావాదేవీల ప్రాసెసింగ్ భారాన్ని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. బ్యాంక్ అకౌంట్ వివరాలుయూపీఐ వినియోగదారులు ఇకపై తమ మొబైల్ నంబరుతో అనుసంధానితమైన బ్యాంకు ఖాతాల వివరాలను రోజులో గరిష్ఠంగా 25 సార్లు మాత్రమే పొందగలుగుతారు . పేమెంట్ వినియోగదారులు పెండింగ్‌లో ఉన్న లావాదేవీ స్టేటస్ (స్థితిని) కేవలం మూడు సార్లే చెక్ చేసుకునే వీలుం టుంది. అది కూడా, ఒకసారి పరిశీలించాక కనీసం 90 సెకన్ల తర్వాతే మళ్లీ చెక్ చేసుకోగలుగుతారు.

# ఇది క్రీడా పోటీనా భారత్-పాక్

## మ్యాచ్‌పై ప్రియాంక చతుర్వేది ఆగ్రహం




ఆసియా కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో ఈ టోర్నమెంట్ జరగబోతోంది. భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంకాంగ్ టీమ్‌లు ఈసారి పోటీ పడనున్నాయి. అయితే, అందరి దృష్టిని ఆకర్షిస్తోన్నది ఏదంటే.. సెప్టెంబర్ 14న జరిగే భారత్-పాకిస్తాన్ మ్యాచ్. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఈ మ్యాచ్‌ని హైలైట్‌గా చెబుతోంది. సూపర్ ఫోర్ రౌండ్, ఫైనల్‌లో కూడా ఈ రెండు టీమ్‌లు మళ్లీ తలపడే అవకాశం ఉందట మరో వివాదంఏసీసీ అధ్యక్షుడు ఏమన్నారంటే, ఈ ఆసియా కప్ కేవలం క్రికెట్ ఆడటమే కాదు, ఆటతో పాటు లక్షలాది అభిమానుల హృదయాలను కూడా దగ్గర చేస్తుందన్నారు. అయితే, ఈ సంతోషకరమైన వార్తల మధ్య మరో వివాదం తెరపైకి వచ్చింది. రాజ్యసభ ఎంపీ, శివసేన నాయకురాలు ప్రియాంక చతుర్వేది బీసీసీఐపై తీవ్రంగా విమర్శలు చేశారు. ఎందుకంటే? పాకిస్తాన్?తో క్రికెట్ సంబంధాలు కొనసాగించడం అంటే మన దేశ పౌరుల రక్తం, మన సైనికుల ప్రాణాల కంటే డబ్బు ముఖ్యమా అని ప్రశ్నించారు పాకిస్తాన్?తో క్రికెట్. ఆమె భారత ప్రభుత్వంపై కూడా విమర్శలు చేశారు. ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ విషయంలో డబుల్ స్టాండర్డ్స్ పాటిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి వల్ల 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాకిస్తాన్ మద్దతు ఉందని ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో చాలా మంది భారతీయులు పాకిస్తాన్?తో క్రికెట్ ఆడటాన్ని వ్యతిరేకిస్తున్నారు భారత అభిమానులుగతంలో కూడా ఇలాంటి సంఘటనలు చూశాం. వరల్డ్ ఛాంపి యన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్‌లో యువరాజ్ సింగ్ నేతృత్వంలోని భారత టీమ్ సెమీఫైనల్‌కి చేరినప్పుడు, పాకిస్తాన్ టీమ్‌తో ఆడేందుకు నిరాకరించింది. ఆ నిర్ణయాన్ని భారత అభి మానులు స్వాగతించారు. ఇప్పుడు కూడా ఇలాంటి సంఘటనలుకూడా ఇలాంటి భావనలు ఎక్కువగా ఉన్నాయి. ఎలాంటి అధికారంక్రీడా మంత్రిత్వ శాఖ నుంచి ఒక సోర్స్ చెప్పిన దాని ప్రకారం, బీసీసీఐపై ప్రభుత్వానికి నేరుగా నియంత్రణ లేదట. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్ ఇంకా పాస్ కాలేదు. కాబట్టి, బీసీసీఐ నిర్ణయాలపై మాకు ఎలాంటి అధికారం లేదన్నారు. కానీ, ప్రజల భావనలను బీసీసీఐ ఎలా స్వీకరిస్తుందో చూస్తామని వెల్లడించింది. పాటించడం కీలక ంద్వైపాక్షిక క్రీడా సంబంధాలు పాకిస్తాన్ తో కుదరవని, కానీ మల్టీలాటరల్ టోర్నమెంట్‌ల విషయంలో ఒలింపిక్ ఛార్టర్‌ని అనుసరించాల్సి ఉంటుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఈ ఛార్టర్ రాజకీయ కారణాలతో వివక్ష చూపడాన్ని నిషేధిస్తుంది. మరి 2036 ఒలింపిక్స్‌ని హోస్ట్ చేసే బిడ్‌లో భారత్ ఉన్నందున దీన్ని పాటించడం కీలకం. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే, బీసీసీఐ ఈ టోర్నమెంట్‌లో భారత జట్టుని పంపుతుందా? లేక ప్రజల భావనలను గౌరవిస్తూ వెనక్కి తగ్గుతుందా? ఈ వివాదం ఎటు మళ్లుతుందో చూడాలి మరి.

# క్యాప్‌జెమినీలో 45000 నియామకాలు




టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 12,000 మంది ఉద్యోగులకు ఉద్వాసన పలుకుతున్న సమయంలో ఫ్రెంచ్ ఐటీ కంపెనీ క్యాప్‌జెమినీ కాస్త ఊరట కలిగించే వార్త చెప్పింది. ఈ ఏడాది 40,000-45,000 నియామకాలు చేపట్టనున్నట్లు ప్రకటించింది. అందులో 35-45 శాతం అనుభవజ్ఞులను ఉద్యోగంలో చేర్చుకోవాలనుకుంటున్నట్లు క్యాప్‌జెమినీ సీఈఓ అశ్విన్ యార్డీ వెల్లడించారు. ఫ్రాన్స్ కేంద్రంగా కార్యకలపాలు సాగిస్తున్న ఈ కంపెనీకి చెందిన భారత కార్యాలయాల్లో ప్రస్తుతం 1.75 లక్షల మంది పనిచేస్తున్నారు. భారత్‌లో ప్రాంగణ నియామకాల (క్యాంపస్ హైరింగ్) ద్వారా ఫ్రెషర్లను ఉద్యోగంలో చేర్చుకునేందుకు కంపెనీ 50కి పైగా కాలేజీలు, క్యాంప్‌సలతో జట్టు కట్టింది. ప్రస్తుత సీజన్ హైరింగ్ కొనసాగుతోందని, కొత్తగా రిక్రూట్ చేసుకున్నవారికి కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతలో శిక్షణ ఇవ్వడంపై దృష్టిసారించినట్లు కంపెనీ తెలిపింది

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆ పోస్టర్‌తో నా కల నెరవేరింది: ఆనంద్ దేవరకొండ



ఆనంద్ దేవరకొండ, విరాజ్ అశ్విన్ హీరోలుగా, వైష్ణవీ చైతన్య హీరోయిన్‌గా నటించిన చిత్రం 'బేబి'. ఎస్‌కేఎన్ నిర్మించిన ఈ చిత్రం 2023 జూలై 13న విడుదలైంది. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ అవార్డ్స్‌లో ఈ సినిమాకి ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్‌గా సాయి రాజేశ్, ఉత్తమ ప్లే బ్యాక్ సింగర్‌గా పీవీఎన్ఎస్ రోహిత్ జాతీయ అవార్డుకి ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో శనివారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో చిత్రబృందం మాట్లాడారు. సాయి రాజేశ్ మాట్లాడుతూ– 'బేబి'సినిమాకు ప్రతి ఒక్కరూ హీరోనే... అంతా ప్రాణం పెట్టి పని చేశారు. మాకు వచ్చిన బెస్ట్ స్క్రీన్ ప్లే అవార్డ్ మా ఎడిటర్ విప్లవ్‌కి కూడా చెందాలి. నన్ను ఎవరూ నమ్మని రోజు ఎస్‌కేఎన్ నమ్మినందుకు థ్యాంక్స్" అని చెప్పారు. బేబి సినిమా కోసం టీమ్ మొత్తం ప్రాణం పెట్టి పని చేశాం. మా చిత్రం జాతీయ అవార్డు గెల్చుకోవడం ఆనందంగా ఉంది. నా సినిమా పోస్టర్ మీద నేషనల్ అవార్డ్ విన్నర్ అనే పేరు చూడటంతో నా కల నెరవేరిన అనుభూతి కలుగుతోందని హీరో ఆనంద్ దేవరకొండ తెలిపారు. బేబిలో ప్రేమిస్తున్నా అనే పాటకి బెస్ట్ సింగర్‌గా జాతీయ అవార్డు అందుకోనుండటం సంతోషంగా ఉందని సింగర్ పీవీఎన్ఎస్ రోహిత్ పేర్కొన్నారు. ఈ సినిమాలో నేనూ భాగమైనందుకు చాలా హ్యాపీగా ఉందన్నారు హీరోయిన్ వైష్ణవి చైతన్య. నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ బేబికి జాతీయ అవార్డులు రావడంతో మరిన్ని మంచి చిత్రాలు చేయాలనే బాధ్యత మాపై పెరిగిందని అన్నారు.



# తమిళ స్టార్ దర్శకులంతా ఒకే ఫ్రేములో.. నెట్టింట వైరల్‌గా మారిన పిక్

ఇటీవల సినీ పరిశ్రమలో రీ యూనియన్ ట్రెండ్ బాగా హైలైట్ అయింది. సీనియర్ నటీనటులు, దర్శకులు కలిసి గత జ్ఞాపకాలను పునరుద్ఘాటిస్తూ ఆనందంగా గడిపేస్తున్నారు. ఇటీవల 90ల కాలంలో సూపర్ హిట్స్ అందించిన తమిళ్, తెలుగు నటీనటులు కలిసి రీ యూనియన్ పార్టీ చేసుకున్న సంగతి మనకు తెలిసిందే. తాజాగా, తమిళ్ సినీ పరిశ్రమకు వెలకట్టలేని కృషి చేసిన దర్శకులు ఒకే చోట సమావేశమై ఒక ఫోటో కోసం పోజ్ ఇవ్వగా, ఆ చిత్రాన్ని దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మీనన్ తన సోషల్ మీడియా ఖాతా ద్వారా షేర్ చేశారు. ఈ ఫోటో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఫోటోలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, నెల్సన్ దిలీప్ కుమార్ (ఈ జెనరేషన్‌కు బాగా పరిచితమైన దర్శకుడు), శంకర్ (విజువల్ వండర్స్‌కు కేరాఫ్ అడ్రస్), మణిరత్నం (క్లాసికల్ మాస్టర్‌పీసులకు మారుపేరు), మిస్కిన్ (ఇంటెన్స్ నరేషన్‌కి పేరుగాంచిన దర్శకుడు), లింగుస్వామి (కమర్షియల్ హిట్‌లకు స్పెషలిస్ట్), మురుగదాస్ (పాన్ ఇండియా విజయాల కారకుడు), కేఎస్ రవికుమార్ (సినిమా మాస్టర్, స్టార్ హీరోల ఫేవరెట్ డైరెక్టర్) అందరు కూర్చొని ఫొటోకి పోజులిచ్చారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో షేర్ చేసిన క్షణాల్లోనే వైరల్ అవగా, తమిళ్ ప్రేక్షకులతో పాటు తెలుగు సినీ ప్రేమికులు కూడా వీరందరు ఇలా కలవడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. "అందరూ కలిసి ఒకే ఫ్రేమ్‌లో ఉండడం అరుదైన సన్నివేశం", "ఈ ఒక్క ఫోటోలో సుమారు 100 బ్లాక్‌బస్టర్లు దాగున్నాయ్" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.ఈ రీ యూనియన్ పార్టీ ఎక్కడ జరిగింది? ఎందుకు సమావేశమయ్యారు అన్నదానిపై స్పష్టత రాకపోయినా, ఈ తరహా మీటింగ్‌లు టాలెంటెడ్ మేకర్స్ మధ్య బంధాన్ని బలపరిచే అవకాశం కల్పిస్తాయన్నది మాత్రం స్పష్టంగా అర్థమవుతుంది.. సినిమా ప్రేమికులకు ఇది నిజంగా ఒక విజువల్ ట్రీట్.

## తెలుగులోకి రాబోతున్న కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'



చిన్న సినిమాగా విడుదలై కన్నడలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సినిమా తెలుగులో విడుదల కాబోతుంది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. జూలై 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తూ, విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటోంది. రాజ్ బి శెట్టి సహ-నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, వినూత్నమైన కథాంశంతో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. తాజాగా ఈ చిత్రం కన్నడలో అరుదైన రికార్డును నమోదు చేసుకుంది. కేవలం రూ.3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.28 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అంతేగాకుండా కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం 3.80 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడై, ఒకే రోజులో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక టిక్కెట్లు అమ్ముడైన కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది.

# రికార్డులు సృష్టిస్తున్న ఓజీ ఫస్ట్ లిరికల్




పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన తాజా సినిమా ఓజి. సరైన సినిమా పడాలే కానీ బాక్సాఫీస్ వద్ద పవన్ స్టామినా ఏంటో అర్థమవుతుందని తన తాజా చిత్రం ఓజి అర్థమయ్యేలా చేస్తోంది. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాపై అందరికీ భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఓజిపై మంచి హైప్ క్రియేట్ అవగా రీసెంట్ గా ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజైంది. ఓజి ఫస్ట్ సాంగ్ కు రికార్డు లైక్స్ దసరా స్పెషల్ గా థియేటర్లలోకి రానున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ లో భాగంగా మొదటి సాంగ్ గా ఫైర్ స్టార్మ్ ను రిలీజ్ చేయగా ఆ సాంగ్ కు ఆడియన్స్ నుంచి విపరీతమైన రెస్పాన్స్ వస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ సాంగ్ పవన్ ఫ్యాన్స్ లో మంచి జోష్ ను నింపింది. అంతేకాదు, టాలీవుడ్ లోనే ఆల్‌టైమ్ హైయ్యెస్ట్ లైక్స్ అందుకున్న సాంగ్ గా ఫైర్ స్టార్మ్ రికార్డుకెక్కింది. ఫ్యాన్స్ కు పూనకాలు 24 గంటలు పూర్తి కాకుండానే ఈ సినిమా రికార్డు స్థాయిలో లైక్స్ దక్కించుకుందంటే ఈ లెక్కన సినిమా కోసం పవన్ ఫ్యాన్స్ ఎంతగా వెయిట్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ ఫస్ట్ సింగిల్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఓజి సినిమాలో పవన్ ఓజాస్ గంభీర పాత్రను ఎలివేట్ చేసే సాంగ్ గా ఇది థియేటర్లలో ఫ్యాన్స్ కు పూనకాలు తెప్పించనుంది. బెల్ బాటమ్ ప్యాంట్ లో పవన్ వాకింగ్ స్టైల్, ఆయన లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్, యాక్షన్, గన్ ఫైరింగ్ ఇవన్నీ ఫ్యాన్స్ కు ట్రీట్ ఇస్తోంది. లిరికల్ వీడియోలో కొన్ని షాట్స్ లో సుజిత్ చూపించిన ఫ్యాన్ బాయ్ మూమెంట్స్ కూడా బావున్నాయి. పవన్ కళ్యాణ్ కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఇమ్రాన్ హష్మీ విలన్ గా నటిస్తున్నారు. సెప్టెంబర్ 25న ఓజి ప్రేక్షకుల ముందుకు రానుంది.




## అప్పుడే ఓటీటీలోకి గాలి జనార్దనరెడ్డి కుమారుడి సినిమా

మాజీ మంత్రి, ప్రముఖ రాజకీయ నాయకుడు గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరిటీ రెడ్డి హీరోగా నటించిన మొదటి సినిమా జూనియర్. దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి తెరకెక్కించిన ఈ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ లో శ్రీలీల హీరోయిన గా నటించింది. అలాగే కన్నడ నటుడు రవిచంద్రన్, జెనీలియా డిసౌజా కీలక పాత్రలు పోషించారు. జులై 18న కన్నడతో పాటు తెలుగులో ఒకేసారి విడుదలైన జూనియర్ సినిమా ఓ మోస్తరుగా ఆడింది. ముఖ్యంగా ఇందులోని వైరల్ వయ్యారి పాట సోషల్ మీడియాను షేక్ చేసింది. శ్రీలీలతో పాటు కిరిటీ రెడ్డి వేసిన స్టెప్పులు సినిమాలో హైలెట్ గా నిలిచాయి. బాక్సాఫీస్ వద్ద ఓ మోస్తరుగా ఆడిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో ఆగస్ట్ 9 నుంచే ఈ సినిమాను స్ట్రీమింగ్ కు తీసుకురానున్నట్లు వార్తలు వస్తున్నాయి. నిజానికి ఈ సినిమా ఆగస్ట్ 15 న ఓటీటీలోకి రానుందని మొదట ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు ఒక వారం ముందే స్ట్రీమింగ్ కు రానున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. వారాహి చలన చిత్రం బ్యానర్ పై తెరకెక్కిన ఈ సినిమాలో రావు రమేష్, సత్య, వైవా హర్ష, సుధారాణి వంటి ప్రముఖ టాలీవుడ్ నటులు యాక్ట్ చేశారు. అలాగే ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ అందించడం విశేషం.

# పోక్సో చట్టంపై టాలీవుడ్ కొరియోగ్రాఫర్ అరెస్ట్!



టాలీవుడ్ లో తెర వెనుక పనిచేసే వారు చేస్తున్న పనుల వల్ల ఇండస్ట్రీకి పేరు ప్రతిష్టలు తగ్గిపోతున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో కొరియోగ్రాఫర్ గా కొనసాగుతున్న కృష్ణ ఇప్పుడు చట్టపరమైన ఆరోపణల నేపథ్యంలో అరెస్టయ్యారు. తాజా సమాచారం ప్రకారం అతనిపై జులైలో గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ లో పోక్సో యాక్ట్ కింద కేసు నమోదైనట్టు తెలుస్తోంది. ఓ మైనర్ బాలికపై కృష్ణ అనుచితంగా ప్రవర్తించాడని ఆరోపిస్తూ బాలిక ఫ్యామిలీ కంప్లైంట్ చేయగా, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విషయం తెలుసుకున్న కృష్ణ అజ్ఞాతంలోకి వెళ్లాడని, చాలా వారాల వరకు అతని జాడ కూడా తెలియకుండా దాక్కున్నాడని, పోలీసుల నుంచి తప్పించుకునేందుకు అతను బెంగుళూరు వెళ్లి అక్కడే ఉండిపోయాడని, ఎట్టకేలకు కృష్ణను పోలీసులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారని తెలుస్తోంది.అయితే కృష్ణ ఇలా వివాదంలో చిక్కుకోవడం ఇదేం మొదటిసారి కాదు. గతంలో కూడా ఆయన పలువురు యువతులను మోసం చేయడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను దుర్వినియోగం చేశాడని ఆరోపణలొచ్చాయి కానీ ఆ టైమ్ లో అతనిపై ఎలాంటి కేసులు నమోదైంది లేదు. అయితే ఇప్పుడు తాజాగా అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదవడంతో ఆయనపై ప్రజలు చాలా కోపంగా ఉన్నారు.

ప్రస్తుతం ఈ విషయం తెలుగు మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బెంగుళూరులో కృష్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు ఇన్వెస్టిగేషన్ కోసం అతన్ని హైదరాబాద్ కు తీసుకొచ్చారు. పోలీసులు ఈ కేసుని దర్యాప్తు చేస్తున్నందున రాబోయే రోజుల్లో దీనిపై మరింత సమాచారంతో పాటూ మరిన్ని విషయాలు కూడా బయటపడే అవకాశాలున్నాయి.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613